

# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం । 24 । ఆగష్టు । 2023 । పేజీలు : 12




ఖమ్మంలోని శాంతినగర్ హైస్కూల్‌లో ఇస్రోకు వినూత్నంగా అభినందనలు తెలిపిన విద్యార్థులు

## చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం పట్ల సర్వత్రా హర్షం

**ఖమ్మం, ఆగస్టు 23(మనం న్యూస్):** చందమామపై భారత్ చెరగని ముద్రవేసింది. చరిత్రాత్మక ఘట్టంతో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సరికొత్త చరిత్రను లిఖించింది. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తమైంది. చంద్రుడి దక్షిణ ధృవంపై చంద్రయాన్-3 మిషన్ 'ల్యాండర్ విక్రమ్' విజయవంతంగా సాఫ్ట్ ల్యాడ్ కావడం పట్ల జిల్లా ప్రజాల్లో ఆనందోత్సాహాలు వెల్లు వెత్తాయి. చంద్రుడిపై పరిశోధనల కోసం గత నెల 14న నింగిలోకి దూసుకెళ్లిన చంద్రయాన్-3 వ్యోమనౌక 41 రోజుల సుదీర్ఘ ప్రయాణం తర్వాత జాబిల్లిపై అడుగుపెట్టింది. బుధవారం సాయంత్రం 6:04 గంటలకు ప్రజ్ఞాన్ రోవర్తో కూడిన విక్రమ్ ల్యాండర్ మాడ్యూల్ చంద్రుని దక్షిణ ధ్రువాన్ని ముద్దాడింది.

దీంతో అమెరికా, సోవియెట్ యూనియన్ (రష్యా), చైనా తర్వాత చంద్రునిపై దిగిన నాలుగో దేశంగా భారత్ రికార్డు సృష్టించింది. జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇంతటి మహత్తర కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన శాస్త్రవేత్తలకు జిల్లా ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని శాంతి నగర్ హైస్కూల్‌లో విద్యార్థులు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు.



## కొత్తగూడెం ప్రజల అభీష్టం మేరకు బీసీ వ్యక్తికే సీటు ఇప్పిస్తా.. : రేణుక

9లో

# తుమ్మల ఇంటికి నామ

### సర్దిచెప్పేందుకు ప్రయత్నం - జిల్లాలో తుమ్మల అనుచరుల సమావేశాలు భవిష్యత్ కార్యాచరణపై చర్చలు - రేపు జిల్లాకు తుమ్మల వచ్చే ఛాన్స్ భారీగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు

**ఖమ్మం, ఆగస్ట్ 23(మనం బ్యూరో) :** టికెట్ రాకపోవడంతో ఆగ్రహంగా ఉన్న తుమ్మల ఇంటికి కేసీఆర్ దూతగా ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం వెళ్లారు. హైదరాబాద్ లో తుమ్మల ఇంటికి నామ వెళ్లి గంట పాటు చర్చించారు. వారిద్దరి సహృదయ వాతావరణంలో ఆశాజనకంగా చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఎంపీ నామ మొదటి నుంచి కూడా తుమ్మలను బీఆర్ఎస్ పార్టీలోనే ఉంచి, బాధ్యతలు అప్పగించేందుకు ప్రయత్ని స్తున్నారు. ఆయనకు బాధ్యతలు అప్పగించడం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ గెలుపు కోసం నామ తీవ్రంగా యత్నిస్తున్నారు. అందులో భాగంగానే నామ నేరుగా హైదరాబాద్ లో తుమ్మల స్వగృహానికి వెళ్లి , ఆయన్ని కలుసుకొని, చర్చలు జరిపి, సీఎం కేసీఆర్ చెప్పిన మాటలను ఆయనకు తెలియజేసి, సర్ది చెప్పారు. పార్టీలోనే ఉండి, రానున్న ఎన్నికల్లో జిల్లాలో అన్ని సీట్లు గెలుచుకుని తిరుగులేని ఆధిపత్యాన్ని సాదించేందుకు తుమ్మలను పార్టీకి దగ్గర చేసే ప్రయత్నం చేశారు. నామ చేసిన ప్రయత్నం ఫలించి నట్లేనని అంతా భావిస్తున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో తుమ్మల తప్పక పార్టీలో క్రీయాశీలక పాత్ర పోషిస్తారని అంటున్నారు. మొత్తం మీద ఎంపీ నామ తుమ్మలతో జరిపిన భేటీ సత్ ఫలితం తథ్యమని భావిస్తున్నారు.

**తుమ్మల అనుచరుల సమావేశాలు**

మాజీ మంత్రి తుమ్మల అనుచరులు మధిర, సత్తుపల్లి, వైరా తదితర ప్రాంతాల్లో బుధవారం సమావేశమయ్యారు. భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యకర్తలు లేని పార్టీకి అన్నీ తానై పని చేసి జిల్లాలో బలమైన శక్తిగా టిఆర్ఎస్‌ను తీసుకొస్తే తుమ్మలకే టికెట్ లేకుండా చేస్తారా అంటూ అనుచరులు మండిపడ్డారు. తుమ్మల ఏ నిర్ణయం తీసుకున్నా అంగీకరిస్తామని వారు తీర్మానించారు. హైదరాబాద్ నుండి తుమ్మల శుక్రవారం ఖమ్మం రానున్నారు. ఈ సందర్భంగా జిల్లా సరిహద్దు గ్రామంలో ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.



# దివ్యాంగులకు మరింత చేయూత

### ఆసరా పెన్షన్ రూ.3016 నుండి రూ.4016 వరకు పెంపు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దివ్యాంగులకు ప్రొసీడింగ్ పంపిణీ





**ఖమ్మం, ఆగష్టు 23(మనం బ్యూరో) :** దివ్యాంగులకు మరింత చేయూతను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ ను రూ. 3016 ల నుండి రూ. 4016 లకు పెంచిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు అదనంగా పెన్షన్ పెంపుదల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని పెన్షన్ పెంపు ప్రొసీడింగ్స్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవీయ కోణంలో ఆలోచించి, దివ్యాంగుల ఖర్చులకు సరిపడా పెన్షన్ ఉండాలని పెంచినట్లు తెలిపారు. 4016 పెన్షన్ తో ఖమ్మం నియోజకవర్గంలో 5522 మంది దివ్యాంగులకు ప్రతి నెల 2 కోట్ల 18 లక్షల రూపాయలు అందుతుందన్నారు. దివ్యాంగులకు సామాజిక భద్రత కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కొత్త రాష్ట్రమైనా సంక్షేమం కోసం ఏ రాష్ట్రం లోనూ పెట్టనంత ఖర్చు పెడుతున్నట్లు ఆయన తెలిపారు. అన్ని వర్గాలను కలుపుకొని జనరంజక పాలన అందిస్తున్నట్లు మంత్రి అన్నారు. దంపతులతో పెన్షన్ పొందుతున్నవారు మరణిస్తే, ఆటోమేటిక్ గా వారి జీవిత భాగస్వామికి పెన్షన్ వస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మానవీయకోణంతో సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని, ఎవరు అడగకపోయినప్పటికీ దివ్యాంగుల పెన్షన్ వేయి రూపాయలు పెంచారని, దేశంలోని మరే రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పెన్షన్, సంక్షేమ పథకాలు అమలు లేవని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో ఒక లక్షా 91 వేల 691 మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు కింద ప్రతి నెల 44 కోట్ల 48 2లో..

## న్యాయవాదులకు హెల్త్ కార్డులు అందజేత

**మణుగూరు, ఆగస్టు 23 (మనం న్యూస్) :** మణుగూరు ప్రధమ శ్రేణి జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదులకు హెల్త్ కార్డులను గౌరవ జడ్జ్ మణుగూరు న్యాయవాదులకు అందజేశారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర బార్ కౌన్సిల్ న్యాయవాదుల సంక్షేమం ఆరోగ్యం నిమిత్తం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. బార్ కౌన్సిల్ అందించే పథకాలను న్యాయవాదులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేదరమట్ల శ్రీనివాసరావు న్యాయవాదులు కందిమల్ల నరసింహారావు, కిషన్, బిక్కసాని శ్రీనివాస్, సూర్యం, శైలజ, కవిత, సంధ్య, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



## రెండవ ఏఎన్ఎం ల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

**భద్రాచలం, ఆగస్టు 23 (మనం న్యూస్):** రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని భద్రాచలం పట్టణంలో రెండవ ఏఎన్ఎం ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి వినతి పత్రం అందజేత. అనంతరం ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బల్లా సాయికుమార్ మాట్లాడుతూ ప్రజా దావకానా నుండి వైద్యాన్ని మారుమూల గ్రామాలకు పేద ప్రజలకు అందజేయడంలో వారధిగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం ల రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు సమ్మె పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించాలని ప్రభుత్వం చర్చలకు పిలిసి న్యాయం చేయవలసిందిగా అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి ర్యాలీ అనంతరం వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలోవీరభద్రమ్మ సమ్మక్క స్వరాజ్యలక్ష్మి విజయలక్ష్మి స్వాతి పూర్ణ పద్మ ముత్తమ్మ శ్యామల భూలక్ష్మి భద్రమ్మ సరస్వతి విజయ సుభద్ర తదితరులు పాల్గొన్నారు



## రెండవ ఏఎన్ఎం సమ్మె శిబిరానికి సంఘీభావం తెలిపిన సిపిఎం

**మణుగూరు , ఆగస్టు 23 (మనం న్యూస్) :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో 2 ఏఎన్ఎం సమ్మె శిబిరానికి సంఘీభావం తెలిపినారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు మాట్లాడుతూ ప్రాథమిక హాస్పిటల్స్ లో ఏ ఎన్ ఎమ్ గా పని చేస్తున్న వీరికి ప్రభుత్వం రెగ్యులరేషన్ చేయాలని కాంట్రాక్ట్ పద్ధతిను తొలగించి ఏఎన్ఎం గా గుర్తించాలని వారి సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని వారు చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా వారు మాట్లాడారు టిఆర్ఎస్ ప్రభుత్వం తప్ప ప్రభుత్వ సొమ్ము లూటీ చేసే పద్ధతిలోనే ప్రభుత్వ వ్యవహరిస్తుందని ఏఎన్ఎం లో ఎక్కువగా కోయ దళిత బీసీ మైనార్టీలు ఉంటారని ఆ వర్గాలకు ఉపయోగపడే ఏ అవసరాలను కూడా తీర్చడానికి కేసీఆర్ ముందు ఉండడని వారు ప్రభుత్వాన్ని ప్రజలు బట్ట పగులు చేసే రోజు ముందు ఉందని వారన్నారు. ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్లు వారికి న్యాయం చేయాలని అన్నారు.సంఘీభావ కార్యక్రమంలో పిట్టల నాగమణి, పద్మ, గౌరీ లక్ష్మి మరి కొంతమంది పాల్గొన్నారు.



## సందీప్ ఆశయ సాధనకు కృషి చేస్తాం

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మారెడ్డి గణేష్

**భద్రాచలం, ఆగస్టు 23 (మనంన్యూస్):** భద్రాచల పట్టణంలో స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ గజ్జల సందీప్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఏఐఎస్ఎఫ్ బృందం.ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రమణారెడ్డి గణేష్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఉద్యమ నాయకుడు విద్యారంగ సమస్యల పరిష్కారం కై నిరంతరం పోరాడిన ఘనత గజ్జల సందీప్ దని , ఆయన ఆశయ సాధనకు నేటి తరం విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ భద్రాచలం పట్టణ కార్యదర్శి బేతం.ఇంద్రకీలాద్రి , నాయకులు విష్ణు , ఆకాష్ , కౌశిక్ , గణేష్ , భార్గవ్ పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టుందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలి

### సెప్టెంబర్ మొదటి వారంలో జిల్లా కార్యవర్గ సమావేశం
### ఐజెయులో చేరనున్న 150 మంది జర్నలిస్టులు
### సిఎం అనాలోచిత వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం
### టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రామ్‌నారాయణ



**ఖమ్మం, ఆగష్టు 23(మనం బ్యూరో) :** ఖమ్మం నగరంలో లాగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అర్హులైన జర్నలిస్టుందరికీ ఇళ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన నికరంగా నిలబడే ఐజెయులో ఇటీవల పలువురు సీనియర్ జర్నలిస్టులు చేరారని, వారందరికీ స్వాగతం పలుకుతున్నామని పేర్కొన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో జరిగే జిల్లా కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో సుమారు 150 మంది జర్నలిస్టులు చేరనున్నట్లు తెలిపారు. వారందరికీ స్వాగతం పలుకుతున్నామన్నారు. సంఘం ఏర్పడిన నాటి నుండి నేటి వరకూ జర్నలిస్టుల సమస్యలపై ఐజెయూ పోరాడి పరిష్కరించిందన్నారు. ఖమ్మంలో ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు కృషి చేసిన మంత్రి పువ్వాడకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధంగా ఉమ్మడి జిల్లాలోని అర్హులైన వారందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఇప్పటికే ఐజెయూ పోరాడిందని, రాబోయే కాలంలోనూ పోరాడుతుందని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లోనూ తమ సంఘం ప్రతినిధులు స్థానిక ఎంఎల్ఏలను కలిసి వినతిపత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. అక్రిడేషన్లు,హెల్త్‌కార్డులు తదితర సౌకర్యాలన్నీ తమ సంఘం పోరాటంతోనే విలేకర్లకు అందాయన్నారు. ఖమ్మంలో ప్రెస్‌క్లబ్ నిర్మాణం తమ సంఘం కృషి ఫలితంగానే ఏర్పడిందన్నారు. విశాలమైన ప్రెస్‌క్లబ్ నిర్మాణం కోసం రాబోయే కాలంలో ఐజెయు కృషి చేస్తుందన్నారు. ఈ నెల 20న హైదరాబాద్‌లోని దేశోద్ధారక భవన్‌లో జరిగిన సమావేశంలో తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఏర్పాటైందని, ఈ సందర్భంగా వేసిన కన్వీనింగ్ కమిటీలో మన జిల్లా నుండి సీనియర్ జర్నలిస్టులు ఎన్.వెంకట్రావ్‌కు, ఖదీర్‌కు చోటు లభించిందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో పూర్తి కమిటీని వేసేందుకు రాష్ట్ర కమిటీ సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల పట్ల సిఎం కేసీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా ఐజెయులో చేరిన సీనియర్ జర్నలిస్టులు ఖదీర్, నాగేందర్‌రెడ్డి, సాగర్, కెవి, యాకేష్, సంతోష్, పెండ్ర అంజయ్యలను అభినందించారు. అనంతరం హిందూ ఫొటోగ్రాఫర్ గోటు నాగేశ్వరరావుకు ఐజెయూ సభ్యత్వం అందించారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజె(ఐజెయు) జాతీయ కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, యూనియన్ నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, కోశాధికారి రాయల బసవేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామా పురుషోత్తం, జిల్లా నాయకులు జనార్దనాచారి, వేణు, మేడి రమేష్, కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.




## తుమ్మల అనుచరుల సమావేశం

**మధిర, ఆగస్ట్ 23(మనం న్యూస్):** మధిరలో తుమ్మల ముఖ్య అనుచరుడు చెరుకూరు నాగార్జున నివాసంలో పుతుంబాకశ్రీకృష్ణ ప్రసాద్, మొండితోక సుధాకర్ రావు ఆధ్వర్యంలో పలువురు సమావేశమయ్యారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీసుకునే నిర్ణయాన్ని భవిష్యత్ కార్యాచరణ పై ఈ భేటిలో చర్చించారు. రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీ సీటు దక్కనందుకు తీవ్ర అసంతృప్తి వ్యక్తపరిచారు. 2014 నుండి టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేసి జిల్లాను అభివృద్ధి పథంలోనికి ముందుకు తీసుకువెళ్లి మచ్చుకైనా మచ్చలేని మహా నాయకుడుగా ఎదిగిన తుమ్మలకు పార్టీలో సముచిత స్థానం దక్కకపోవటం మధిర నియోజకవర్గ ప్రజలతో పాటు జిల్లా వ్యాప్తంగా అసంతృప్తి జ్వాలలు లేస్తున్నాయి. తుమ్మల నాగేశ్వరావు వెంటే తాము అంటూ ప్రతిజ్ఞ చేశారు. భవిష్యత్ కార్యాచరణ పై తుమ్మల అనుచరులు అభిమానులుతో త్వరలోనే మధిర నియోజకవర్గం స్థాయిలో భారీ ఎత్తున సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మాదల రామారావు, గద్దల కిరణ్, చటారి ప్రసాద్, ఎస్సీ కాలనీ యూత్ కాలనీ పెద్దలు స్వామి కొమ్ము, పాల్గొన్నారు.



## ఇస్రో శాస్త్రవేత్తలకు జెవివి శుభాకాంక్షలు

**ఖమ్మం, ఆగస్టు 23(మనం న్యూస్):** చంద్రుడి దక్షిణ ధృవంపై చంద్రయాన్–3 మిషన్ 'ల్యాండర్ విక్రమ్' విజయవంతంగా సాఫ్ట్ ల్యాడ్ కావడం పట్ల జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఇస్రో శాస్త్రవేత్తలకు జెవివి రాష్ట్ర కార్యదర్శి అలవాల నా గేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.శివన్నారాయణ, కె.రామారావు ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. సైన్స్ విజయవతంమైందని తెలిపారు. అమెరికా, సోవియెట్ యూనియన్ (రష్యా), చైనా తర్వాత చంద్రునిపై దిగిన నాలుగో దేశంగా భారత్ రికార్డు సృష్టించిందని తెలిపారు.

## దివ్యాంగులకు మరింత చేయూత

(మొదటి పేజీ తరువాయి)

లక్షల నిధులు అందిస్తున్నామని అన్నారు. వీరిలో 28 వేల 966 మంది దివ్యాంగులు పెన్షన్ పొందుతున్నారని, వారికి ప్రభుత్వం వెయ్యి రూపాయల పెన్షన్ పెంచి జూలై మాసం నుంచి 4016 రూపాయల పెన్షన్ అందిస్తుందని అన్నారు. దివ్యాంగుల పెన్షన్ కింద ప్రతి నెల రూ. 11 కోట్ల 51 లక్షలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ప్రతినెల సదరం క్యాంపులు నిర్వహిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఆసరా పెన్షన్ అందించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. అనంతరం మంత్రి దివ్యాంగులకు పెన్షన్ పెంపు ప్రొసీడింగ్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, మునిసిపల్ కమీషనర్ దివ్యాంగులతో కలిసి సహఫంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిఆర్డీఓ విద్యాచందన, డిడబ్ల్యుఓ సుమ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వం

- 90 రోజుల్లో ప్రతి గడపకు బిజెపి జెండా
- తొమ్మిదేళ్ల కెసిఆర్ పాలన అవినీతిమయం
- కారేపల్లి లో భాజపా ఎమ్మెల్యే ప్రవాస్ యోజన





**కారేపల్లి, ఆగస్టు 23 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని, తొమ్మిదేళ్ల నరేంద్ర మోడీ నాయకత్వంలో అవినీతి రహిత ప్రభుత్వంగా బిజెపి పేరు పొందితే, కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలన పూర్తి అవినీతిమయంగా మారిందని గోవా రాష్ట్రంలోని, సాలెగ్రామ్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేదార్ నాయక్ అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకత్వం చేపట్టిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని బుధవారం కారేపల్లి మండలంలో చేపట్టారు. మండల కేంద్రంమైన కారేపల్లి లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, జెండా దిమ్మెను ఆవిష్కరించి, బిజెపి పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం పెద్దమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలయ కమిటీ ఎమ్మెల్యే కేదార్ నాయక్ ను శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం మండల అధ్యక్షుడు దనసరి శ్రీను అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల తెలంగాణ రాష్ట్రం మొత్తం అవినీతిమయంగా మారిందని అన్నారు. 90 రోజులు కష్టపడితే 9 ఏళ్ల అవినీతి పాలనను అంతమొందించవచ్చునని ఆ దిశగా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క భాజపా కార్యకర్త పనిచేయాలన్నారు. గోవా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలలో, రాష్ట్రం తో పాటు కేంద్రం అమలు చేసే పథకాలు సైతం నేరుగా అందుతున్నాయని దీనికి ఒకటే కారణమని గోవాలో డబుల్ ఇంజన్ సర్కారు ఉండడమేనన్నారు. తెలంగాణలో సైతం డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పడితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి రూపాయి నేరుగా ప్రజలకే అందుతుందన్నారు. కేంద్రం ఇచ్చే నిధులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలను గొప్పగా చెప్పుకుంటుందని అన్నారు. 17 రాష్ట్రాలలోని భాజపా ప్రజాప్రతినిధులందరూ త్వరలో ఎన్నికలు జరగబోయే ఐదు రాష్ట్రాలలో ఎమ్మెల్యే ప్రభాస్ యోజన కార్యక్రమంలో పాల్గొని పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. గోవాలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్యామ్ రాథోడ్, వైరా నియోజకవర్గ ఇన్చార్జి నెల్లూరు కోటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కల్లి రాంప్రసాద్, రాష్ట్ర ఐటీ సెల్ బాధ్యులు బిపి నాయక్, గిరిజన మొర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దొడ్డ అరుణ, సింగరేణి మండల ఇన్చార్జి కొవ్వూరి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి మల్లేష్, టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు జిత్తా నాయక్, జిల్లా నాయకులు తురక నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు భూక్యా సుజాత, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నరకళ్ళ వెంకటేశ్వరరావు, నాయకులు వినోద్, చిరునోముల రామారావు, గడ్డం దిలీప్, సూర్యపాక జ్యోతి, తురక కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ కొత్త బిల్డింగును ఏర్పాటు చేయాలి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 23 (మనం న్యూస్) :** పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కొత్త బిల్డింగును ఏర్పాటు చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే 5.135 కోట్లను విడుదల చేయాలి కళాశాల ఎదుట పిడి ఎస్యు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పిడిఎస్యు నేతలు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు అవుతున్నా ఇంతవరకూ పిండి ప్రోలు జూనియర్ కళాశాల ఒకేషనల్ బిల్డింగ్ ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. కళాశాలలో 360 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, వర్షం వస్తే వలవల తడుచుకుంటూ చదువులు కొనసాగి స్తున్నారని తెలిపారు. ఒకేషనల్ బిల్డింగ్ కి నిధులు మంజూరైనా పనులు ప్రారంభించలేదన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యులు సాగర్, సంపత్ మండల కార్యదర్శి వంశి, సాయి గోపి విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలేరు కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకున్న మద్ది శ్రీనివాసరెడ్డి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 23 (మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం కోసం టిపిసిసి అధికార ప్రతినిధి, స్థానికుడు, ఖమ్మం రూరల్ మండలం, గోళ్ళపాడు గ్రామానికి చెందిన, ప్రముఖ న్యాయవాది డాక్టర్ మద్ది శ్రీనివాస్‌రెడ్డి బుధవారం గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తాను 8వ తరగతి నుంచి కాంగ్రెస్ విద్యార్థి సంఘం నాయకుడిగా, 1997లో ఖమ్మం రూరల్ మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా, యువజన కాంగ్రెస్ నాయకునిగా , 2010 నుంచి 11 సంవత్సరాల పాటు ఖమ్మం జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గా పనిచేసానని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా, 2021లో ఖమ్మం-నల్గొండ -వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టిక్కెట్ కోసం రాష్ట్ర అధిష్టానం, ఢిల్లీ అధిష్టానం తన పేరును బలంగా పరిశీలించినప్పటికీ, కొన్ని సమీకరణాల వల్ల టికెట్ రాలేదన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పని చేశానన్నారు. తాను పుట్టుకతోనే కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని, నాటి నుంచి నేటి వరకు పార్టీలు మారలేదన్నారు. పార్టీ మేనిఫెస్టోను వివిధ రూపాలలో ప్రజల వద్దకు తీసుకువెళ్తున్నా నని, ఈసారి తప్పకుండా టికెట్ వస్తుందని అన్నారు. రాబోవు ఎన్నికలలో పాలేరు నియోజకవర్గంతో పాటు, తెలంగాణా లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమములో పోటు అభిలాష్ చౌదరి, దాసరి వెంకన్న యాదవ్, ఆనంతు నాగేందర్ గౌడ్, కొత్త శోభన్ రెడ్డి, సురకంటి ఉపేందర్ రెడ్డి, ఉమా మహేశ్వర గుప్త, బానోత్ మంగు నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# మౌలిక వసతులపై మిలటరీ ఇంజనీరింగ్ సర్వీస్ బృందం పరిశీలన



**కల్లూరు, ఆగస్టు 23( మనం న్యూస్) :** ప్రజల జీవన విధానం, ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు, సాంప్రదాయ జీవన సరళిని క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు కేంద్రం నుండి మిలటరీ ఇంజనీరింగ్ సర్వీస్ విద్యార్థుల బృందం మండల పరిధిలోని ముచ్చవరం గ్రామానికి వచ్చారు. గ్రామంలోని మౌలిక వసతులు సౌకర్యాలు, ప్రజల సమస్యలు, వాటికి పరిష్కార మార్గాలు పలు అంశాలపై పరిశీలన చేసి ప్రత్యేక నివేదికలు ప్రభుత్వాలకి అందజేయనున్నట్లు గ్రామ సర్పంచ్ గంగవరపు శ్రీనివాసరావు తెలియజేశారు. వివిధ రాష్ట్రాల నుంచి ఐదుగురు సభ్యుల బృందం ముచ్చవరం గ్రామానికి ఆగస్టు 21వ తారీఖున రావడం జరిగిందని మొదటిరోజు అంగనవాడి సెంటర్ లు , ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి అంగనవాడీలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని, గర్భిణీలకు, బాలింతలకు, ప్రభుత్వం అందిస్తున్న ఆహార వివరాలను అడిగి తెలుసుకున్నారని, ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థ తీరును మన ఊరు మనబడి కార్యక్రమం వివరాలను గ్రామస్తులను, ఉపాధ్యాయ సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. అదే క్రమంలో బుధవారం వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించారని ఖరీఫ్, రబి పంటల్లో వచ్చే తెగుళ్లను ,వ్యవసాయ సాగు విధానాన్ని, భూమి స్వభావాన్ని బట్టి వేసే పంట వివరాలను, వచ్చే దిగుబడి రైతులకు ప్రయోజనకరంగా ఉందా? లేదని రైతులను అడిగి తెలుసుకున్నారు. గురువారం ఆరోగ్యం, తీసుకోవలసిన జాగ్రత్తలు, స్మశాన వాటికల నిర్మాణాలు, ఉపయోగాలు పలు అంశాలపై ప్రజలతో మమేకమై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వరాబు వెంకటేశ్వరరావు, ఎంపీడీవో రవికుమార్, ఏఈఓ పవన్ కుమార్, గ్రామ కార్యదర్శి దుర్గాప్రసాద్, ముచ్చవరం రైతు వేదిక క్లస్టర్ లో ఉన్న ఓబుల రావు, బంజర సర్పంచ్ మాన్ సింగ్, యజ్ఞ నారాయణపురం సర్పంచ్ రావి సూర్యనారాయణ, లింగాల, యర్రబోయినపల్లి రైతులు, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యమ కారునికి మద్దతివ్వండి : బొమ్మెర రామ్మూర్తి



**మధిర, ఆగస్ట్ 23(మనం న్యూస్):** మధిర బార్ అసోసియేషన్ న్యాయవాదులతో ఉద్యమకారుడు, బిఆర్ఎస్ నాయకుడు, బొమ్మెర రామ్మూర్తి బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన లింగాల కమల్ రాజుని తొలగించి నాకు టికెట్ కేటాయించాలని చేసే పోరాటానికి మద్దతు పలకాలని కోరారు. 3 పార్టీలు మారి, మూడు జెండాలు మార్చి, 3 సార్లు ఓడిపోయి, 3 వర్గాలకు తీవ్ర అన్యాయం చేసిన వ్యక్తికి మళ్ళీ టికెట్ ఎలా ఇస్తారు? ఎలా గెలుస్తాడు? మీరిచ్చే టిక్కెట్ భట్టీ గెల్వడానికా? బిఆర్ఎస్ గెల్వడానికా?తెలియాలని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆంధ్రా సరిహద్దులో మధిర నియోజక వర్గంలో ఈ ప్రాంతం నుండి ఎవరు లేని సమయంలో గులాబీ జెండాను చేత బట్టి ఊరూరా జెండా దిమ్మెలు కట్టి, ఆకలితో అలమటించి, అవమానాలు భరించి, లాఠీ దెబ్బలు తిని,జైలు గోడలను ముద్దాడి ఎంతో కష్టపడి బీఆర్ఎస్ పార్టీకి ఊపిరిపోశానని తెలిపారు. 23 ఏండ్లుగా విద్యార్థి నాయకుడిగా, న్యాయవాదిగా, కళాకారుడిగా పోరాటం చేసి నేడు సర్వస్వం కోల్పోయి, తీరని నష్టం జరిగిన తనను కాపాడాలని, మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న సంపుకున్నా మీరే...సాదుకున్నా మీరే ఆశీర్వదించండి, మద్దతివ్వండి ఇవ్వండి అంటూ వేడుకున్నారు.

# అన్నం శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**మధిర,ఆగస్ట్23(మనం న్యూస్):** వృద్ధులు, అనాధలు, వికలాంగులకు రక్షణ, పోషణ కల్పిస్తూ ఖమ్మం అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ పారుపల్లి భాస్కర్ రావు కొనియాడారు. మధిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి, అన్నం ఫౌండేషన్ కు విరాళంగా ఇస్తున్న 200 కిలోల బియ్యం, స్వీకరించటానికి మధిర వచ్చిన ప్రముఖ సంఘ సేవకుడు అన్నం శ్రీనివాసరావుని ఆర్ .పి. ఎఫ్ . ఎ .ఐ . భాస్కరరావు చేతుల మీదుగా శాలువా తో ఘనంగా సత్కరింప చేశారు. బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎమ్.డి.ఓ. మాధవరావు నాగేశ్వరరావు, ఔట్ పోస్ట్ సిబ్బంది, చంటి పాల్గొన్నారు.

# దేశంలో రాజ్యాంగం వ్యవస్థలు ధ్వంసం

## -- కరపటి రాములు వర్ధంతి సభలో దుగ్గి కృష్ణ



**కారేపల్లి రూరల్, ఆగస్ట్ 23 (మనం న్యూస్) :** కేంద్రంలో అధికారం చేపట్టిన మోడి రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తూ పాలన సాగిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుగ్గి కృష్ణ విమర్శించారు. కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో మాజీ సర్పంచ్ కరపటి రాములు 9వ వర్ధంతి బుధవారం జరిగింది. ఈ సందర్భంగా దారావత్ సైదులు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో దుగ్గి కృష్ణ మాట్లాడుతూ దేశంలో ప్రతిపక్షాలను అణదొగ్గటానికి సీబీఐ, ఈడీ, ఎలక్షన్ కమీషన్ వంటి రాజ్యాంగ సంస్థలను ఉసికొల్పుతుందన్నారు. మణిపూర్ లో గిరిజనులపై వివక్షపూరిత మరణహోమం సాగిస్తున్నా మోడీ నోరు మెదపటం లేదన్నారు. బీజేపీదీ మతోన్మాధ రాజ్యకాంక్ష అని అది ఎంతో ప్రమాదమన్నారు. దేశంలో కార్పొరేట్ శక్తుల పాలన నడుస్తుందని వారి కనుసన్నల్లో మోడి పాలన సాగిస్తున్నారన్నారు. వామపక్షాల పోరాటాల ఫలితంగా సాధించిన అటవీ హక్కుల చట్టంలో వనసంరక్షణ చట్టంబుూ2022 పేరుతో మార్పులు తీసుకరావటం ద్వారా అడవుల్లో గిరిజనుల ఉనికి లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పోడు హక్కు కల్పన పూర్తి కాలేదని అర్హులు చాలమందికి హక్కులు లేవని ఉన్న వారికి తక్కువ విస్తీరణకు హక్కులు కల్పించరన్నారు. అన్ని వర్గాల ప్రజలపై నిర్భాంధాలు పెరుగుతున్నాయని పాలన మార్పు లేకుంటే ఫలితం అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. చీమలపాడు ప్రాంతంలో పేదల సమస్యలపై అమరజీవి మాజీ సర్పంచ్ కరపటి రాములు ముందుండి పోరాడారని వారి కుటుంబం ఆదే మార్గంలో నడవటం అభినందనీయన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, సూరపాక ధనమ్మ, మద్దెల నాగయ్య, కరపటి రాంబాయి, మన్నెం బ్రహ్మయ్య, కరపటి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ బుజ్జీరావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం కోసం పట్టు వదలని విక్రమార్కుడు

## ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన కొత్తపల్లి వంశీ



**కల్లూరు, ఆగస్టు 23(మనం న్యూస్):** విజయం సాధించడంలో ఎంత ఆనందం ఉంటుందో... విజయం అంచుల వరకు వచ్చి విజయాన్ని చవిచూడకపోతే ఆ బాధ మరింత వర్ణనాతీతం. తన అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి విజయానికి అంచుల వరకు వచ్చి లక్ష్యాన్ని కోల్పోయిన పట్టు వదలకుండా తన అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు కొత్తపల్లి వంశీ. గతంలో 2021 లో 413 మార్కులు సాధించినప్పటికీ 415 కట్ ఆఫ్ తో కేవలం రెండు మార్కుల తేడాతో మెడికల్ సీటు కోల్పోయాడు. అయినా పట్టు వదలకుండా తన అనుకున్న లక్ష్యాన్ని సాధించడం కోసం 2022 నుండి విజయవాడలోని శ్రీ భవిష్య కోచింగ్ సెంటర్ నందు లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్నాడు. 2023 నీట్ పరీక్షలో 431 మార్కులు సాధించి మొదటి కౌన్సిలింగ్ లోనే జగిత్యాల జిల్లా గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ సంపాదించి తను అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. శాంతినగర్ కు చెందిన కొత్తపల్లి వెంకటేశ్వర్లు, దేవమణి దంపతుల కుమారుడు వంశీ చిన్నతనం నుంచే విద్యపై మక్కువతో ఉండేవాడు. ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యను అభ్యసించి ఇంటర్మీడియట్ ఏన్కూరు గురుకుల కళాశాలలో పూర్తి చేశాడు. 2021 లో గాలిదొడ్డి కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకొని రెండు మార్కుల తేడాతో సీటు కోల్పోయాడు. అయినా తన ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా రెట్టింపు ఉత్సాహంతో తన లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతర కృషి చేసాడని తల్లిదండ్రులు తెలిపారు. అంతిమంగా తను అనుకున్న మెడికల్ సీటు సంపాదించడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. కొత్తపల్లి వంశీని పలువురు అభినందించారు.

# పిహెచ్‌డి విద్యార్థికి ల్యాప్ టాప్ బహుకరణ

## నిరుపేద విద్యార్థికి జడ్పిటిసి చేయూత

## విద్యార్థికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు ఆగష్టు 23(మనం న్యూస్):** మండల పరిధిలోని పోచవరం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి కంచపోగు నాగరాజు వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అమరావతి లో (రీసెర్చ్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్) విభాగంలో పీహెచ్ డి లో సీటు సాధించడం పట్ల బిఅర్ఎస్ నాయకులు జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ నాగరాజును అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టెక్నాలజీకి సంబంధించిన విద్య కావడంతో తనకు చేయుతగా 50,000/- రూపాయలు విలువైన ల్యాప్ టాప్ ను అందజేశారు. పేదరికంలో ఉండి కూడా కొడుకు భవిషత్ కోసం కష్టపడి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర పీహెచ్ డి లో సీటు సాధించిన విద్యార్థి నాగరాజును ఆర్థిక సహాకారం అందించిన జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్ ను అభినందించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కట్ట అజయ్ కుమార్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అయినప్పటికీ పట్టుదలతో ఆర్థిక పరిస్థితులను అధిగమించి ఉన్నత విద్య అభ్యసించడం కోసం పీహెచ్ డిలో సీటు సాధించడం గొప్ప విషయమ న్నారు. నాగరాజుకు చదువు కోసం తక్షణం కావలసిన ల్యాప్ టాప్ 50,000 వేల రూ. లను అందిస్తున్నానని అన్నారు. తన గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి కావలసిన ఏ రకమైన సహాకారం కావాలన్న అందించడానికి అన్నివేళలా ముందుటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నండ్రు అన్నపూర్ణ సురేష్, వీర రాఘవరావు, కంచపోగు ఏసు, గ్రామస్తులు వెంకటి, నాగరాజు, వంశీ, సతీష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం



**కారేపల్లి, ఆగస్ట్23 (మనం న్యూస్):** కస్తూర్బా విద్యాలయంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది గురుకులాలకు తీసిపోకుండా అత్యున్నత ఫలితాలు అందిస్తున్నా ప్రభుత్వ పోత్సహం కరువైందని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్, శ్యామ్సుందర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమంలో భాగంగా బుధవారం కారేపల్లి కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఉపాధ్యాయులు సిబ్బంది చే సీఎంకు పోస్టు కార్డు పంపించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయటం లేదన్నారు. ప్రతి సంవత్సరం రెన్యూవల్ విషయంలో వేధింపులకు గురవుతున్నారన్నారు. కేజీబీవీలు కళాశాలలుగా అఫ్ గ్రేడ్ అయి సమస్యలు పెరిగాయి తప్ప వేతనాలు పెరగలేదన్నారు. ఎస్ఓలకు మోడల్ స్కూల్ హాస్టల్ నిర్వాహణా బాధ్యతలు అప్పగించి మరింత భారం మోపారన్నారు. ప్రభుత్వం కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ సమస్యలపై దశల వారి ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. సీఎంకు పోస్టు కార్డు ఉద్యమం, సెప్టెంబర్ 24న జిల్లా కేంద్రాలలో అందోళన, నవంబర్ 4న ఎస్పీడీ కార్యాలయ ముట్టడిని చేపట్టటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా సాంస్కృతి కార్యదర్శి సుందర్, రాష్ట్ర కౌన్సిలర్ వై.పద్మ, జిల్లా కౌన్సిలర్ సుధాకర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుడిపై మన అడుగు అద్భుత విజయం

## – రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం, ఆగస్ట్, 23(మనం బ్యూరో) :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన మూన్ మిషన్ చంద్రయాన్–3 విజయవంతమవడం చరిత్రలో అత్యంత అద్భుత విషయమని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. బుధవారం సాయంత్రం 6.04 గంటలకు విక్రమ్ ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధృవంపై సునాయాసంగా అడుగిడింది. దీంతో ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచింది. దీంతో చంద్రుడి పై మన తొలి అడుగు పడినట్లయింది. ఇది మన విజయ కీర్తి పతాకంలో మరో మైలు రాయి వంటిదని అన్నారు. ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలకు అంకురార్పణ జరగనుందని అభిప్రాయపడ్డారు. ఇది భారత జాతి గర్వించదగ్గ విషయంగా రవిచంద్ర పేర్కొన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంపీ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# భారత్ చారిత్రక విజయం

## చంద్రయాన్ –3 విజయం పట్ల నామ హర్షం

## శాస్త్రవేత్తలను అభినందించిన నామ

**ఖమ్మం, ఆగస్ట్ 23(మనం బ్యూరో) :** చందమామపై చంద్రయాన్ – 3 తో అడుగుపెట్టి, చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశ్వంలో భారత్ చెరగని ముద్రవేసిందని హర్షం వ్యక్తం చేశారు. చరిత్రాత్మక ఘట్టంతో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ సరికొత్త చరిత్రను లిఖించిందనన్నారు. కోట్లాది భారతీయుల ప్రార్ధనలు ఫలించాయన్నారు. చంద్రుడి దక్షిణ ధృవంపై చంద్రయాన్–3 మిషన్ 'ల్యాండర్ విక్రమ్' విజయవంతంగా సాఫ్ట్ ల్యాడ్ అవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇప్పటి వరకు ఎవరికీ సాధ్యంకాని జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా భారత్ సరికొత్త చరిత్ర సృష్టించడం గర్వకారణమన్నారు.ఇంతటి మహత్తర కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన శాస్త్రవేత్తలను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. మున్ముందు ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని ఎంపీ నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

# చంద్రయాన్–3 విజయం నూతన సాంకేతిక ఘట్టం

## హార్వెస్ట్ విద్యాసంస్థల కరెస్పాండెంట్ పి.రవిమారుత్



**ఖమ్మం, ఆగష్టు 23(మనం న్యూస్) :** దశాబ్దాల ఇస్రో శాస్త్రవేత్తల నిరంతర కృషి, చంద్రుని దక్షిణ ధృవాన్ని చేధించాలనే తపన బుధవారంతో నెర వేర్చుకున్న వేళ హార్వెస్ట్ విద్యాసంస్థల యాజమాన్యం ఇస్రోకి తమ హర్షాతిరేకాలు వెల్లడించింది. విద్యాసంస్థలో విద్యార్థులు వీక్షించే విధంగా ఏర్పాట్లు చేసి ప్రయోగం విజయవంత క్షణాలను ఆస్వాదించింది. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ పి.రవిమారుత్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతికతలో ప్రపంచంతో పోటీ పడి నేటి విద్యార్థులకు ముందుకు పోవాలన్నారు. రానున్న కాలంలో మరిన్ని ప్రయోగాలు జరిపి విశ్వ విషయాలను అవగతం చేసుకోవడంతో పాటు తద్వారా దేశ ప్రజల ఉపయోగార్థం కార్యాచరణ జరగాలని అభిలాషించారు. భారత శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### నూతక్కి గంగాధర్ సేవ కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు



**నేలకొండపల్లి, ఆగష్టు 23 (మనం న్యూస్) :** ఈ నెల 27న స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నందు బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్ వారిచే నిర్వహించే క్యాన్సర్ వ్యాధిపై అవగాహన మరియు క్యాన్సర్ ముందస్తు నిర్ధారణ పరీక్షల క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ముందస్తుగా క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ జరిగితే వ్యాధిని సులభంగా నయం చేయవచ్చన్నారు. ఈ వైద్య శిబిరంలో ఎక్సరే, అల్ట్రా సౌండ్ స్కాన్, మమోగ్రఫీ, పాప్స్మియర్ వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించి ఫలితాలను వెంటనే తెలియజేస్తారన్నారు. నేటి పరిస్థితుల్లో 35 ఏళ్ల ఆపై వయసు గల స్త్రీలలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ ఎక్కువగా వస్తుందన్నారు. క్యాన్సర్ వ్యాధి చరిత్ర గల కుటుంబ సభ్యులు స్త్రీ పురుషులు వ్యాధి నిర్ధారణ పరీక్షల కొరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. నేలకొండపల్లి, బోదులబండ పీహెచ్సీలలోని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, నేలకొండపల్లి మల్లికార్జున మెడికల్స్, స్థానిక భక్తరామదాసు సర్వీసు సొసైటీ నిర్వాహకుల వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. లోగడ వ్యాధి నిర్ధారణ జరిగిన వారు కూడా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. వైద్య శిబిరానికి వచ్చే ప్రజలకు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల్లో క్యాన్సర్ వ్యాధి పట్ల ముందస్తుగా సరైన అవగాహన కల్పించేందుకు వైద్య శిబిరం ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. మరిన్ని వివరాలకు 9581323484, 9951164588, 9866161061, 9490098225, 9885626310, 9441507060 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## బిసి సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి



**ఖమ్మం, ఆగష్టు 23(మనం న్యూస్):** కార్పొరేషన్ పరిధి లోని లకారం ట్యాంక్ బండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయాన్ని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,ఎంపి ఆర్.కృష్ణయ్య తో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి ల సంక్షేమానికి ప్రభుత్వం పలు రకాల కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ,సుడా ఛైర్మన్ విజయ్,బి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ,సంఘం జిల్లా అధ్యక్షులు పిండి ప్రోలు రామ్మూర్తి,లతో పాటు పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు....

## చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం పట్ల సండ్ర హర్షం



**సత్తుపల్లి, ఆగస్టు 23(మనం న్యూస్):** చందమామపై భారత్ చెరగని ముద్రవేసిందని చరిత్రాత్మక ఘట్టంతో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సరికొత్త చరిత్రను లిఖించిందని ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తుండగా.. కోట్లాది భారతీయుల ప్రార్థనలు ఫలించగా.. చంద్రుడి దక్షిణ ధృవంపై చంద్రయాన్-3 మిషన్ 'ల్యాండర్ విక్రమ్' విజయవంతంగా సాఫ్ట్ ల్యాండ్ అవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. చంద్రుడిపై పరిశోధనల కోసం గత నెల 14న నింగిలోకి దూసుకెళ్లిన చంద్రయాన్-3 వ్యోమనౌక 41 రోజుల సుదీర్ఘ ప్రయాణం తర్వాత జాబిల్లిపై అడుగుపెట్టిందని, బుధవారం సాయంత్రం 6:04 గంటలకు ప్రజ్ఞాన్ రోవర్తో కూడిన విక్రమ్ ల్యాండర్ మాడ్యూల్ చంద్రుని దక్షిణ ధ్రువాన్ని ముద్దాడిందని తెలిపారు. దీంతో అమెరికా, సోవియెట్ యూనియన్ (రష్యా), చైనా తర్వాత చంద్రునిపై దిగిన నాలుగో దేశంగా భారత్ రికార్డు సృష్టించిందన్నారు. ఇప్పటి వరకు ఎవరికీ సాధ్యంకాని జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా భారత్ సరికొత్త చరిత్ర సృష్టించిందన్నారు. ఇంతటి మహత్తర కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన శాస్త్రవేత్తలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. మున్ముందు ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## పాలేరు పాత కాలువకు నిరంతరాయంగా సాగునీరు అందించాలి

### సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ డిమాండ్



**నేలకొండపల్లి, ఆగష్టు 23(మనం న్యూస్) :** పాలేరు పాత కాలువకు నిరంతరాయంగా సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. దుగ్గి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతాంగ సమస్యల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. పాలేరు ఆయకట్ట పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి మండలాలలో వేలాది ఎకరాలలో రైతులు చెరుకుతోపాటు వరి మిర్చి ఇతర పంటలను సాగు చేశారన్నారు. సాగునీటి నిమిత్తం నిర్మించిన పాలేరు రిజర్వాయర్ నీటిని అధికారులు త్రాగునీటి కోసం అంటూ వందలోపు క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేస్తుండడంతో ఆయకట్టు చివరి భూములకు నీరందక పోసిన వరి నారుమళ్లు నిలువునా ఎండిపోతున్నాయన్నారు. సాగునీరు లేక రైతులు వరినాట్లు వేసుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత కొద్ది రోజులుగా వర్షాలు సైతం సకాలంలో కురవకపోవడంతో వేసిన పంట ఎండిపోతున్నాయన్నారు. పాలేరు పాతకాలువకు 200 క్యూసెక్కుల నీటిని నిరంతరాయంగా అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని అర్హులైన ప్రతి రైతుకు అందించాలని, గత జూన్, జూలై మాసాలలో ఇచ్చిన రుణాల క్రింద జమ చేసుకోకుండా నేరుగా రైతుల ఖాతాలో వేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మీ పథకం కింద లబ్ధిదారులు ఎంపికలో ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, కట్టెకోల వెంకన్న, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, భూక్య కృష్ణ, రాసాల కనకయ్య, సిరికొండ ఉమామహేశ్వరి, మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, బండి రామమూర్తి, రాసాల నవీన్, ఎరదేశి నరసింహారావు, శీలం అప్పారావు, ఎడ్ల తిరుపతిరావు, పెద్దిరాజు నరసయ్య, గుగులోతు వీరునాయక్, శివరాజు, బలుసు ప్రమీల, చింతలపాటి భాస్కర్, దండా సూర్యనారాయణ, కూరపాటి శ్రీదేవి, సిరికొండ నాగేశ్వరరావు, పోతనబోయిన పెరుమాళ్ళు, కె.వి చారి తదితరులు పాల్గొన్నారు.

## పినపాక కాంగ్రెస్ టికెట్కు దరఖాస్తు చేసుకున్న పాయం



**మణుగూరు, ఆగష్టు 23 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రచార కో-కమిటీ ఛైర్మన్ ఎన్నికల కమిటీ సభ్యులు, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో బుధవారం పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కోసం మాజీ ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు గాంధీభవన్లో దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం పాయం మాట్లాడుతూ పినపాక లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసి కాంగ్రెస్ జెండా ఎగురవేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు స్వాతంత్ర్య సమరయోధులపై ఛాయా చిత్ర ప్రదర్శన

### ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 23(మనం ప్రతినిధి):** ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా నేడు కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో తెలుగు స్వాతంత్ర్య సమరయోధులు, మేరా మాటి మేరా దేశ్ పై కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం ఎంతోమంది త్యాగధనుల వీరోచిత పోరాట ఫలితమని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న తెలుగు వారిని స్మరించుకునేందుకు ఇదొక చక్కని వేదికని, ఇలాంటి ఛాయ చిత్ర ప్రదర్శనల ద్వారా యువత, నాటి ఉద్యమ వీరుల త్యాగాలను తెలుసుకోవాలన్నారు. వారి వీరోచిత గాథలు, స్ఫూర్తిదాయకమైన భావాలను రేపటి తరాలకు అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం దేశ అభివృద్ధి లో మన పాత్ర ఎంత ఉందన్నది తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ అన్నారు. విద్య, వైద్యం, అభివృద్ధి సహా అన్ని రంగాల్లో దేశాన్ని ప్రపంచంలో ముందు వరసలో నిలపాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. తెలుగు స్వాతంత్ర్య సమర యోధులపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన ఈ ఛాయచిత్ర ప్రదర్శనను ఆయన సందర్శించి అభినందించారు. సమర యోధుల త్యాగాలతో లభించిన ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, అభివృద్ధిని అందిపుచ్చుకుని అందరూ ఎదగాలని కోరుకున్నారు.ఈ ఛాయా చిత్ర ప్రదర్శన కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఆగస్ట్ 23 నుంచి 25 వరకు మూడు రోజులు కొనసాగుతుందని, ఈ ఛాయా చిత్ర ప్రదర్శన లో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన తెలుగు యోధులతో పాటు హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖ తెలుగు స్వాతంత్ర్య సమర యోధుల ఫోటోలను ప్రదర్శిస్తున్నారు. విదేశీ పాలన నుంచి భారతదేశాన్ని విముక్తి చేయడానికి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, పూర్వ హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి హైదరాబాద్ రాష్ట్రాన్ని ఇండియన్ యూనియన్లో విలీనం చేయడానికి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన కృషిని ప్రస్తుత తరానికి తెలియజేయడమే ఈ ఛాయా చిత్ర ప్రదర్శన లక్ష్యం అని ఫీల్ పబ్లిసిటీ అధికారి జి. కోటేశ్వర రావు తెలిపారు. ఈ ప్రదర్శన లోసుమారుగా 40 ఛాయా చిత్రాలు–రాంజీగోండు, కుమురం భీం, చాకలి ఐలమ్మ, స్వామి రామానంద తీర్థ, అల్లూరి సీతారామరాజు, జమలాపురం కేశవరావు, తుర్రెబాజ్ ఖాన్ తదితరుల పాత్రను ప్రస్తుత తరానికి క్లుప్తంగా వివరిస్తుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ప్రచురణల విభాగం సహాయ సంచాలకులు కృష్ణ వందన, ఎస్ ఆర్ ఆరట్స్ అండ్ సైన్స్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ హవిలా, ఎస్ రామచంద్ర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వేణు కిరణ్ , సింగరేణి డిగ్రీ, జూనియర్ కళాశాల అధ్యాపకులు, ప్రియదర్శిని డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ సీ సీ, ఎన్ ఎస్ ఎస్ కేడెట్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

## పాఠశాలల మరమ్మత్తు పనులను సెప్టెంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలి

### –జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 23 (మనంప్రతినిధి) :** మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాలల మరమ్మత్తు పనులను సెప్టెంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి మినీ సమావేశపు హాలులో మన ఊరు మనబడి పనుల ప్రగతిపై డిఆర్డీఓ, విద్యా, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలను తాను తనిఖీ చేస్తానని పనుల్లో నాణ్యతలేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దే పాఠశాలలు పచ్చని చెట్లు, లాన్ తో ఆహ్లాదకరంగా ఉండాలని చెప్పారు. మండల వారిగా పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్ పనులు నత్తనడక జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని చెప్పారు. ఎంఈఓలు పాఠశాలలను తనిఖీ చేస్తూ పనులు పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులను సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డీఓ మధుసూదన్ రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, పర్యవేక్షణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ప్రియాంక అలతో రేగా కాంతారావు ప్రత్యేక భేటీ



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 23 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఇతర మౌలిక వసతుల కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన రేగా...బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సందర్శించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



**కరకగూడెం, ఆగస్టు 23 (మనం న్యూస్)**:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లోని సమత్ భట్టుపల్లి గ్రామంలోని కుర్నవల్లి తన స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేతుల మీదుగా మండలానికి చెందిన మెంతిని సాగర్, షేక్ మహమ్మద్ కుటుంబాల కు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం చొప్పున రెండు కుటుంబాలకు మొత్తం 50 కేజీల బియ్యం బస్తాలను ట్రస్టు సభ్యులు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత సహాయకులు చందా హరికృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి అన్వర్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రావుల సోమయ్య, కోపరేటివ్ సభ్యులు రావుల కనకయ్య మండల కార్యదర్శి బుడగం రాము, రావుల శ్రీను, పాల్గొన్నారు.

## బారసాలకు హాజరైన రేగా కాంతారావు



**కరకగూడెం, ఆగస్టు 23 (మనం న్యూస్)**:కరకగూడెం మండలానికి చెందిన తన వ్యక్తిగత పీఏ మహేశ్వరం సాయినాథ్ మేనల్లుడు జైశ్విత్ బారసాల కార్యక్రమానికి ఎంఎల్ఏ రేగా కాంతారావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత సహాయకుడు చందా హరికృష్ణ నాయకులు పాల్గొన్నారు.

# తుమ్మల అనుచరుల ఆత్మీయ సమావేశం

### పాలేరు టిక్కెట్ నిరాకరించటంపై సమీక్ష
### భవిష్యత్తు కార్యాచరణకు సూచన సలహాలు తీసుకొని నిర్ణయిస్తాం
### తుమ్మల వెంట ఏకతాటిపై నిలిచి పూర్వ వైభవాన్ని తీసుకువస్తాం



**సత్తుపల్లి ఆగస్టు 23(మనం న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లా.రాష్ట్ర. అభివృద్ధిని పరుగులు పెట్టించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు బీఆర్ఎస్ పార్టీ తరపున పాలేరు టిక్కెటు నిరాకరించటంపై తుమ్మల వర్గీయులు సత్తుపల్లి స్థానిక లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నాయకులు . చల్లగుళ్ళ నరసింహారావు, కొత్తూరు ప్రభాకర్ రావు, సోమరాజు సీతారామరాజు, మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల్లో రాష్ట్ర అభివృద్ధి ని పరుగులు పెట్టించిన ఘనత తుమ్మల నాగేశ్వరరావుకి దక్కిందని పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ కితాభిచారని సీతారామ



ప్రాజెక్టులు మీ చేతుల మీదుగే పూర్తి చేయాలని పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారని అన్నారు. అలాంటిది ఈనెల 21వ తారీఖున ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థత్వాన్ని ఖరారు చేయకపోవడం చాలా బాధాకరమని పార్టీలో ఉంటూ పలు అవమానాలు అవహేళనలే ఎదురైనా గాని లెక్కచేయకుండా పార్టీ కోసం పనిచేసిన మనిషి తుమ్మలని పేర్కొన్నారు. పాలేరు టికెట్టు ఇవ్వకపోవడం తుమ్మల నాగేశ్వరరావుకు అవమానం కాదని జిల్లాలో రాష్ట్రంలో ఉన్న తుమ్మల అభిమానులను అవమానపరిచినట్లేనని ఇక మీదట పార్టీలో కొనసాగే ప్రసక్తే లేదని రాయబారాలకు బుజ్జగింపులకు తలొగ్గే పరిస్థితి లేదు తుమ్మలకు పూర్వ వైభవాన్ని తీసుకురావడం ముఖ్య లక్ష్యమని భవిష్యత్తు కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని శుక్రవారం ఉదయం హైదరాబాదు నుంచి ఖమ్మం జిల్లాకు విచ్చేయుచున్న తుమ్మల నాగేశ్వరరావుకు పాలేరు నియోజకవర్గం కూసుమంచి నుంచి ఘన స్వాగతం పలికి గొల్లగూడెం నందు ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం లోభవిష్యత్తు కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో వెల్ది జగన్మోహన్రావు, కూసం పొడి నరసింహారావు, చలసాని సాంబశివరావు, చింతనపు సత్యనారాయణ, సోమరాజు సీతారామరాజు, మాజీ ఎంపీపీ జేష్ట అప్పారావు, నున్న రత్నాకర్ రావు, దిరిశాల నరసింహారావు, లక్కినేని కృష్ణ, పాకలపాటి శ్రీనివాసరావు సర్పంచ్ బేతుపల్లి, పొట్రు సత్యం, తోపాటు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు ఐదు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## కోనేరు రాకను స్వాగతించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 23 (మనం ప్రతినిధి):** బిజెపి జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతూ, బి ఆర్ ఎస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైన కోనేరు సత్యనారాయణ (చిన్ని) రాకను స్వాగతిస్తూ, ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు బుధవారం ఉదయం కోనేరు చిన్ని గృహంలో మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోనేరు సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీలో చేరడం హర్షినణీయమని, ఆయన రాకతో మొబైల్ జిల్లాల్లో టిఆర్ఎస్ పార్టీకి లాభం కలుగుతుందని, కోనేరు సత్యనారాయణ చేరిక పురస్కరించుకొని సీఎం కేసీఆర్ తో భేటీ అయిన తరుణంలో, సత్యనారాయణ తండ్రి మాజీ మంత్రి ఎమ్మెల్యే కోనేరు నాగేశ్వరరావు గతంలో తన సహచరుడేనని, ఆయనకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని కేసీఆర్ చెప్పినట్లు రేగా తెలిపారు. రాబోయే కాలంలో కోనేరు సేవలను డిఆర్ఎస్ పార్టీ వినియోగించుకుంటుందని పార్టీ బలోపేతానికి కోనేరు అనుభవాలను దృష్టిలోకి తీసుకొని ఆచరణలో పెడతామని రేగా తెలిపారు. ఈ సందర్భంగా కోనేరు సత్యనారాయణ చిన్ని మాట్లాడుతూ, తాను బిజెపిని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరుతుండడాన్ని తన అభిమానులు మెజారిటీ సంఖ్యలో సమర్ధించారని, బి ఆర్ ఎస్ పార్టీలో తాను చేరబోతుండడం సొంత పార్టీలో చేరుతున్నంత ఆనందంగా ఉందని కోనేరు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సీఎం కేసీఆర్ పాత్ర అమోఘమైనదని సీఎం కేసీఆర్ వల్లనే తెలంగాణ అభివృద్ధి పథంలో నడుస్తుందని తాను బలంగా విశ్వసిస్తున్నానని, పార్టీలో తనకు సముచిత స్థానం కల్పిస్తానని సీఎం హామీనిచ్చినట్లు కోనేరు తెలిపారు.

## తండాల్లో బాలాజీ నాయక్ విస్తృత ప్రచారం



**ఏన్కూరు, ఆగస్టు 23(మనం న్యూస్):** మండల పరిధిలోని అక్కినాపురం తండా, భగవాన్ నాయక్ తండాల్లో బుధవారం కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వైరా నియోజకవర్గ నాయకులు భానోత్ బాలాజీ నాయక్ విస్తృత ప్రచారం నిర్వహించారు. సోనియమ్మ సారె పేరుతో ఇంటింటికి తిరిగి మహిళలకు పసుపు–కుంకుమ, చీరలు పంపిణీ చేసి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, వృద్ధులు, యువకులను ఆత్మీయంగా పలకరించి, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఆశీర్వదించాలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు నరసింహారావు, గుగులోతు శోభన్, సర్దార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పంట నమోదు పరిశీలన

## జిల్లా వ్యవసాయ అధికారిని సరిత

**తిరుమలాయపాలెం, ఆగస్టు 23. (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలంలో వానాకాలం పంటల నమోదు కార్యక్రమంలో భాగంగా వెదుళ్ళ చెరువు గ్రామంలో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారిని సరిత పంటలను క్షేత్ర స్థాయిలో సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత వానకాల సీజన్లో వేసిన పత్తి పంటను పరిశీలించారు. పంటలో వచ్చే రసం పీల్చి పురుగులను గుర్తించారు. పురుగుల ఉధృతిని తగ్గించేందుకు పత్తి చేలలో మోనోక్రోటోపస్, ఇమిడాక్లోరోప్రైడ్ మందులను తగిన మోతాదులో కాండం పూత వివిధ దశలలో 20 రోజులకు ఒకసారి 80 రోజులు చెట్లు అయ్యేంతవరకు పిచికారి చేయాలని ఆమె జాగ్రత్తలు చూపించారు. అలాగే ప్రతి పంటలో వచ్చుగులాబీ రంగు పురుగు, కాండం తోలుచు పురుగులను గుడ్డు దశలోనే నాశనం చేయాలని లేనియెడల లార్వాలు పత్తికాయలలో చేరి పంట దిగుబడిన తగ్గిస్తాయని అన్నారు. మొదటి దశలోనే చీడపీడలను గుర్తించాలని, గులాబీ రంగు పురుగు, కాండం తోలుచు పురుగులను నివారించడానికి నీమ్ ఆయిల్ వేప నూనె 1500 పి పి యం,5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసినట్లయితే గుడ్డు దశలోనే గులాబీ రంగు పురుగు ఉధృతని తగ్గించవచ్చన్నారు. అనంతరం మిరప పంట లో వచ్చు వేరు కుళ్ళు, కాండం కుళ్ళు ను పంటలో గుర్తించారు. నివారణ కొరకు మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటిలో కలిపి చెట్టు మొదలలో పోయాలన్నారు. వేరుకుళ్ళు నివారణకి ట్రైకోడెర్మా విరిడి వాడి తగ్గించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎన్ సీతారాం రెడ్డి, ఏఈఓ ప్రసన్నలక్ష్మి,రైతులు పాల్గొన్నారు.



# అంతరిక్ష చరిత్రలో సువర్ణ అధ్యాయం

## ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు

## ఐటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆకారపు శ్రీనివాస్ విశ్వకర్మ



**ఖమ్మం, ఆగస్టు 23(మనం న్యూస్) :** ఇది భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన విజయం. 130 కోట్ల మంది భారతీయుల ఆశలను సజీవంగా మోస్తూ చంద్రయాన్-3లో భాగమైన విక్రమ్ లాండర్ చందమామపై అడుగుపెట్టడం అంతరిక్ష రంగంలో భారత్ సాధిస్తున్న విజయపరంపరలో ఒక ముఖ్య ఘట్టమని, ఇంతటి విజయానికి కారకులైన ఇస్రో శాస్త్రవేత్తలు సర్వదా అభినందనలని ఐటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆకారపు శ్రీనివాస్ విశ్వకర్మ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన వి డుదల చేశారు. చంద్రుని దక్షిణ ధ్రువం పై విజయవంతంగా విక్రమ్ ల్యాండర్ ను అడుగుపెట్టించి... దక్షిణ ధ్రువంపైకి వెళ్ళిన తొలి దేశంగా మనల్ని సగర్వంగా నిలిపారని తెలిపారు. చంద్రయాన్-3 సాధించిన ఈ విజయంతో అంతరిక్ష రంగాన భారత్ అగ్రరాజ్యాల సరసన నిలిచిందని చెప్పడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదన్నారు. ఈ విజయం మరిన్ని ప్రయోగాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ చంద్రయాన్-3 మిషన్ సంపూర్ణంగా విజయం సాధించినందుకు అభిందనలు తెలిపారు.

# ఎస్‌బిఐటి కళాశాల ను సందర్శించిన ఎంపి ఆర్.కృష్ణయ్య

**ఖమ్మం, ఆగస్టు 23(మనం న్యూస్):** ఎస్‌బిఐటి కళాశాలను ఎంపి ఆర్.కృష్ణయ్య బుధవారం సందర్శించారు .ఈ సందర్భంగా చైర్మన్ గుండాల కృష్ణ ఆయనను ఘనం గా సత్కరించారు. అనంతరం వారు పలు అంశాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్లు డా. ఎ.వి.వి.శివ ప్రసాద్,డా. సుభాష్ చందర్ ,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిండిప్రోలూ రామ్మూర్తి లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



# మంత్రి పువ్వాడ , తెల్లం వెంకట్రావుకు అభినందనలు తెలిపిన రావు జోగేశ్వరరావు

**దమ్మపేట, ఆగస్టు 23(మనం న్యూస్):** జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు, భద్రాచలం బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్‌కు అభినందనలు తెలిపారు. ఖమ్మంలోని మంత్రి క్యాంప్ ఆఫీస్ లో పువ్వాడను కలసి పుష్పగుచ్చం అందచేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి సొసైటీ అధ్యక్షులు నడిపల్లి నవీన్ రావు ,కేవి సత్యనారాయణ వున్నారు .



# పోడు పట్టాలతో మురిసిన పల్లెలు

## పోడు భూముల్లో వనోత్సవ పండుగ

## పోడు పోరాటంలో తోడుండి పోరాడిన ఎంపీపీకి సన్మానం





**ఆళ్లపల్లి, ఆగస్టు 23 (మనం న్యూస్):** మండల పరిధిలోని రాయపాడు గ్రామం లోని, జంగాలపల్లి బీట్, ముర్లిపాడు బీట్లోని పోడు భూముల్లో రాయిపాడు గ్రామస్తులు వనోత్సవ పండుగ ఘనంగా నిర్వహించారు. గతంలో ఫారెస్ట్ అధికారులకు గ్రామస్తులకు ఆ భూములపై ఎన్నో వివాదాలు జరిగినప్పటికీ గ్రామస్తులకు తోడుగా స్థానిక ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి తోడుగా సహాయ సహకారాలు అందించడంతో గ్రామస్తులు అందరూ కలిసి ఆ భూములను దక్కించుకొగ సీఎం కేసీఆర్ ఆ భూములకు పట్టాలు ఇచ్చిన సందర్భంగా బుధవారం గ్రామస్తులందరూ ఆయా భూముల్లో వనదేవతలకు పూజలు చేసి వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. పోడు భూముల్లో ముందుండి సూచనలు సలహాలు ఇస్తూ అటవిశాఖ అధికారులను ఎదిరించి పోరాటంలో ముందున్న ఆళ్లపల్లి ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, కిషోర్ లను గ్రామస్తులు సర్పంచ్ వుకే ఈశ్వరి వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 26న మణిపూర్ మారణకాండ- ఉమ్మడి పౌరస్మృతి అంశాలపై సభ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం, ఆగస్టు 23(మనం న్యూస్) :** స్థానిక జెడ్పీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ నెల 26న తలపెట్టిన 'ంణిపూర్ మారణకాండ-ఉమ్మడి పౌరస్మృతి అంశాలపై సభ పోస్టర్‌ను సిసిఏ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి మారుత్, ఐ వి రమణారావు మాట్లాడుతూ మణిపూర్ లో మంటలు చెలరేగి నాలుగు నెలలు దాటిందనీ, 200 మందికి పైగా చనిపోయారన్నారు. వందల గ్రామాలు నేలమట్టమయ్యాయి. వేలాది మంది ప్రజలు సహాయ శిబిరాల్లో తల దాచుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహిస్తూ అక్కడి ప్రజలపై జరుగుతున్న దాడుల్ని ప్రచార మాధ్యమాల్లో సమాచారం బయటకు రాకుండా ఇంటర్నెట్ నిలిపివేశారని అన్నారు. పోలీసుల చేతుల్లో ఉండాల్సిన తుపాకులు ఉన్మాదుల చేతుల్లోకి ఎలా వచ్చాయన్నారు. ఉమ్మడి పౌరస్మృతి,మణిపూర్ ఘటనలపై ప్రత్యామ్నాయ పౌర సమూహం (సిసిఏ) ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆగష్టు 26 న సాయంత్రం 05. గంటలకు సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్య భక్తులుగా అనీ రాజా, మరియం దావలే, కిమ్ కోవాలు ప్రసంగిస్తారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో మత ఉన్మాదానికి వ్యతిరేకంగా విశేషమైన కృషి చేస్తున్న కవులు, కళాకారులు, వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భారవి, జక్కంపూడి నాగేశ్వరరావు, శేషగిరిరావు, దేవి రెడ్డి విజయ్, చిర్ర రవి, బండారి రమేష్, ఏ వెంకటేశ్వర్లు, శ్రీను, కుడుదుల రాము తదితరులు పాల్గొన్నారు.



# ఇస్రో ప్రయోగాన్ని వీక్షించిన విద్యార్థులు

**తిరుమలాయపాలెం, ఆగస్టు 23 (మనం న్యూస్) :** భారత అంతరిక్ష సంస్థ ఇస్రో ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగాన్ని కస్తూరిబా గాంధీ విద్యాలయం విద్యార్థులు వీక్షించారు. భారత కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం 6 గంటలకు ఐదు నిమిషాలకు చంద్రుడు పై చంద్రయాన్ -3 అడుగు పెట్టింది అని కస్తూరిబా గాంధీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ రమాకుమారి అన్నారు.. ప్రతి తల్లి చిన్న వయసులో పిల్లలు అల్లరి చేసినప్పుడు తమ పిల్లలకు గోరుముద్దలు తినించేందుకు చందమామను చూసి చందమామ రావే జాబిల్లి రావే అనే చిన్ని చిన్ని మాటలతో పిల్లలను ఆకట్టుకొని గోరుముద్దలు తినిపించేవారని, ప్రపంచ శాస్త్రవేత్తలు ఎంతోమంది చంద్రునిపై మానవ నివాసం ఏర్పడే వాతావరణం ఉందేమో అని పరిశోధన చేస్తున్న తరుణంలో భారత అంతరిక్ష సంస్థ ఇస్రో చేపట్టిన చంద్రయాన్ 3 బుధవారం చంద్రుని దక్షిణ ధృవంపై విజయవంతంగా దిగినందుకు విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంచుకునేందుకు ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. భారత అంతరిక్ష సంస్థ ఇస్రో చేపట్టిన చంద్రయాన్ 3 ప్రయోగాన్ని టెలివిజన్ ద్వారా విద్యార్థులు వీక్షించేందుకు ఆమె ఏర్పాటు చేశారు. ఇంతవరకు అమెరికా రష్యా చైనా మొదలు దేశాలే చంద్రునిపై శోధనలు చేశాయని చంద్రుని దక్షిణ ధ్రవం పై పరిశోధన చేయటం భారతదేశం మొదటి స్థానంలో నిలుస్తుందని ఆమె అన్నారు.





# ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన వారిని అభినందించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం, ఆగస్టు 23(మనం బ్యూరో) :** నగరంలోని 46 డివిజన్ కు చెందిన మిడిదొడ్డి మనీషా ఓపెన్ కేటగిరీలో ఎస్ఐగా, ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైన జగదీష్, ఊటుకూరి సాయి లను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అభినందించారు. భవిష్యత్తులో ఇలానే ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రజలకు తమ వంతు సేవను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, బొల్లెపల్లి విజయ్, దేవర వెంకన్న, జట్ల కృష్ణయ్య, శనగరం ఉప్పలయ్య మిడిదొడ్డి రాజయ్య, ఊటుకూరు బాలకృష్ణ, మోటె కుమార్, చిందం నరసయ్య తదితరులు ఉన్నారు.

## చంద్రుడిపై మన అడుగు అద్భుత విజయం..
### మంత్రి పువ్వాడ ప్రశంస



**ఖమ్మం, ఆగష్టు 23(మనం బ్యూరో) :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన మూన్ మిషన్ చంద్రయాన్–3 విజయవంతం కావడం చరిత్రలో అత్యంత అద్భుత ఘట్టమని, ఇది దేశం గర్వించదగ్గ విషయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం 6.04 గంటలకు ల్యాండర్ విక్రమ్ చంద్రుడి దక్షిణ ధృవంపై సాఫ్ట్ ల్యాండ్ అవ్వడం యావత్ ప్రపంచమే గర్వించదగ్గ విషయమని, దీంతో ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచిందన్నారు. చంద్రుడిపై మన తొలి అడుగు పడింది.. సాంకేతిక రంగంలో మన పయనానికి దారి తీస్తుందని, అనేక అద్భుత, విప్లవాత్మక మార్పులకు నాంది అవుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలకు అంకురార్పణ జరిగిందన్నారు. ఇది భారత జాతి గర్వించదగ్గ విషయంగా పేర్కొన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు, అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి పువ్వాడ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## మండలంలో పర్యటించిన రేణుకా చౌదరి
### రైతులకు ఎరువు బస్తాలు అందజేత



**ఆళ్లపల్లి, ఆగస్టు 23 (మనం న్యూస్):** మండల వ్యాప్తంగా ఇటీవలే కురిసిన కాల వర్షాలకు వరదలు రావడంతో వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన రైతుల ఎరువు బస్తాలు నీట మునగడంతో బుధవారం ఆళ్లపల్లి, గుండాల ఉమ్మడి మండలాలకు చెందిన సుమారు 150 నిరుపేద రైతు కుటుంబాలకు ఉచితంగా ఎరువు బస్తాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ్ గాంధీ, లక్కినేని సురేందర్, డాక్టర్ శంకర్ నాయక్, రాయపాడు సర్పంచ్ ఉకే ఈశ్వరి మండల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేగా కాంతారావుకి పాత్రికేయులు శుభాకాంక్షలు



**కరకగూడెం, ఆగస్టు 23 (మనం న్యూస్):** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుని కరకగూడెం మండలం పాత్రికేయులు స్వగ్రామమైన కొర్నవల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి తొలత పుష్పగుచ్ఛం అందజేసే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఇల్లందుల సురేష్, దుర్గం ప్రేమ్ కుమార్, జాడి విజయ్ ప్రవీణ్ వెంకట్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న ఎస్ఐ



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 23 (మనం న్యూస్):** తొట్టి పంపు గ్రామంలో నివసిస్తున్న తాటి నీలిమ కుటుంబానికి ఎస్ఐ షాహినా అండగా నిలిచారు. గ్రామ సందర్శన నిమిత్తం వెళ్లిన ఎస్ఐ షాహినాకు పూరి గుడిశెలో చిన్న పిల్లలతో కరెంటు లేకుండా నివాసం ఉంటూ అవస్థలు పడుతున్న వారి ధీనావస్థ కనిపించింది. దీంతో చలించిన ఎస్ఐ సహృదయంతో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వారికి కరెంటు మీటర్ ఏర్పాటు చేయించారు. ఒక సీలింగ్ ఫ్యాన్ అందించారు. పోలీస్ సిబ్బంది గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## చంద్రయాన్–3 ప్రయోగం విజయవంతం పట్ల హర్షం



**సత్తుపల్లి, ఆగస్టు 23(మనం న్యూస్):** చందమామపై భారత్ చెరగని ముద్రవేసిందని చరిత్రాత్మక ఘట్టంతో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సరికొత్త చరిత్రను లిఖించిందని మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్ పేర్కొన్నారు. చంద్రుడి దక్షిణ ధృవంపై చంద్రయాన్–3 మిషన్ 'ల్యాండర్ విక్రమ్' విజయవంతంగా సాఫ్టా ల్యాడ్ అవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతటి మహత్తర కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. మున్ముందు ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు

### ఎస్, ఏ ఎస్ ఆర్ పూర్వ విద్యార్థి సంఘం అధ్వర్యంలో
## శాంతి నగర్ కళాశాల ప్రిన్సిపాల్ ,సిబ్బందికి సన్మానం




**ఖమ్మం, ఆగష్టు 23(మనం న్యూస్):** నగరం లోని ప్రభుత్వ రంగ విద్యాసంస్థ లు అయిన శాంతి నగర్ స్కూల్, ఏఎస్ఆర్ జూనియర్ కలశాల పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుదవారం ప్రిన్సిపాల్ ఎన్ విజయకుమారీ కి, సిబ్బందికి, కార్పొరేటర్లు కమర్తపు మురళి, కర్నాటి కృష్ణ,ఎస్ కే మక్బూల్, పల్ల రోజ్ లీనా ఆధ్వర్యంలో సన్మానించారు. సుమారు 40 ఏళ్ళు తరువాత ఏ ఎస్ ఆర్ కళాశాల లో ఖాళీలు లేకుండా అడ్మిషన్లు జరిగాయని, సుమారు 800 ల మంది అక్కడ విద్యార్థులు ఇంటర్ చదువు తున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒక ఏడాది కేవలం 30 మంది విద్యార్థులు ఉండడంతో ఈ కళాశాల ఎత్తివేసి, సత్తుపల్లి కి మార్చాలని అప్పటి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, అప్పుడు నేటి కార్పొరేటర్ ఎస్ కే మక్బూల్, అప్పటి అధ్యాపకుడు శ్రీనివాసరావు సహకారంతో ఆందోళనలు చెయ్యడం, కోర్టుకు వెళ్లి తరలింపు ఆదేశాలు నిలిపి వేస్తూ ఆర్డర్ తెచ్చారని, అటుతరువాత అర,కొర గానే విద్యార్థులు ఉన్నారని అన్నారు. స్థానిక కార్పొరేటర్ కమర్తపు మురళి, కర్నాటి కృష్ణ, మక్బూల్ కృషి మూలంగా మాజీ విద్యార్థి, మంత్రి పువ్వాడ ప్రత్యేక దృష్టితో 4 కొట్లుతో నూతన భవనాలు రావడం, ప్రిన్స్ పాల్, సిబ్బంది తోడ్పాటు తో అడ్మిషన్లు నూరుశాతం అయ్యాయి. ఈ సందర్భంగా కమర్తపు మురళి అధ్యక్షత న జరిగిన సభలో ముఖ్య అతిథిగా కర్నాటి కృష్ణ హాజరయ్యి మాట్లాడారు. పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు భోగ గిరి, కార్పొరేటర్ ఎస్ కే మక్బూల్, అబ్దుల్ ఖలీఖ్ ,వంజాకు లక్ష్మి నారాయణ, పిల్లి విజయ్ పాల్, శనగపాటి మురళీకృష్ణ, చంద్ర శేఖర్, సివి అర్ స్టాఫర్ శ్రీనివాస్, యాడ్స్ శ్రీనివాస్, ఎండీ గౌస్ పాల్గొన్నారు.

## మంత్రి పువ్వాడకు నగర బ్రాహ్మణ సంఘం మద్దతు



**ఖమ్మం, ఆగష్టు 23(మనం న్యూస్) :** అసెంబ్లీ నియోజక వర్గం నుండి మరోసారి బిఅర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను బుధవారం స్థానిక విడివోస్ కాలనీ లోని క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నగర బ్రాహ్మణ సంఘం నాయకులు మాటూరు లక్ష్మీనారాయణ నాయకత్వం లో కలిశారు. పువ్వాడకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. నగర బ్రాహ్మణులు అంత మీ వెంటేనని త్వరలో బ్రాహ్మణ ఆత్మీయ కలయిక నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటి కి వెళ్లి కలుస్తామని చెప్పారు. దేశంలోనే మొదటి సారిగా బ్రాహ్మణులు గుర్తించి కుల సర్టిఫికెట్ ఇవ్వడం తో పాటు ప్రత్యేక బడ్జెట్, ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేసింది, చేస్తోంది, చేసేది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని పువ్వాడ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మారం రాజు రాధాకృష్ణ, శ్రీకాంత్, నందుల వరలక్ష్మి, సుబ్బారావు,రావుల పాటి శ్రీనివాసరావు, శనగపాటి మురళి కృష్ణ, కే అప్పారావు,వల్లూరు సత్యనారయణ,ఏం హరి కిషన్ రావు, వి చంద్ర శేఖర్, ఎస్ వి ,వాసు, బి రామకృష్ణ తదితులున్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో మెనూ, సమయపాలన పాటించాలి

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 23( మనం న్యూస్):** మండల పరిధిలో గల ఎర్రగుంట సెక్టార్ పెద్దిరెడ్డిగూడెం అంగన్వాడి కేంద్రం 2 లో బుధవారం సిడిపిఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....అంగన్వాడి కేంద్రాల్లో మెనూ, సమయపాలన పాటించాలని, కేంద్రాలలో ఉన్న రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు రాసి ఉంచాలని, పోషన్ ట్రక్కర్లో ఎన్ హెచ్ టిఎస్ యాప్ లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలని, ప్రతి నెల 0–5 సంవత్సరాల తక్కువ బరువు ఉన్న పిల్లలను గుర్తించి వాళ్లకు కౌన్సిలింగ్ ఇచ్చి పోషక ఆహార పదార్థాలను తీసుకునేలా వివరించడమైనది.

ఈ కార్యక్రమంలో, ఏ డబ్ల్యు టి ఎస్ శ్రీదేవి, వాణి, నిర్మల,విజయ, కుమారి,పుష్ప,సుజాత, సంధ్య,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీసీలకు 23 సీట్లేనా ఇదేం న్యాయం?
### –బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 23 (మనం ప్రతినిధి):** తెలంగాణలో బీసీలకు 23 సీట్లేనా ఇదేం న్యాయమంటూ బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్విమర్శించారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ వస్తే మన బ్రతుకులు బాగుపడతాయని ఎన్నో త్యాగాలను చేసి తెచ్చుకున్న తెలంగాణ ఈరోజు గడీల పాలనయిందని విమర్శించారు. తెలంగాణలో మెజార్టీ పీపులైన బీసీలకు కనీసం 50 శాతం బి ఆర్ సి పార్టీ ఇయ్యకుండా బీసీలకు 23 సీట్లు ఇచ్చి, 10 శాతం ఉన్న అగ్ర కులాలకు 50 శాతం సీట్లు ఇచ్చి 60 శాతం ఉన్న బీసీలకు 20 శాతం టికెట్లు ఇచ్చి దగా చేసిన కేసీఆర్ ఈనాడు తెలంగాణలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మెజార్టీ వర్గాలకు రాజ్యాధికారం ఫలాలు దక్కకుండా ఒకటి రెండు శాతం ఉన్న వర్గాలకు రాజ్యాధికార ఫలాలు ఈ తొమ్మిది ఏళ్లలో వారికే దక్కాయని తెలిపారు. ఏదైతే తెలంగాణ తెచ్చుకున్నామో, త్యాగం చేసిన బీసీ, ఎస్సీ , ఎస్టీ వర్గాలను తుంగలో తొక్కి మళ్ళీ మూడోసారి రావాలనే ప్రయత్నం బీసీలు గుర్తించి నిన్ను ఓటు బ్యాంకు ద్వారా ఇంటికి పంపడం ఖాయమని పేర్కొన్నారు. ఏ వర్గాలకు న్యాయం చేయకపోగా పథకాలతో , గారడీలతో ఓటు వేయించుకోవాలని చూస్తున్న ఈ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో బీసీలు లేరని, ఈనాడు తెలంగాణలో బిజెపి పార్టీ ద్వారా బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని, నరేంద్ర మోడీ సారథ్యంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీసీలను అగ్ర తాంబూలం ఇచ్చి బిజెపి పార్టీ లో మోడీ ప్రధానమంత్రి అయ్యారని, రానున్న రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం పతనం ఖాయమని, బీసీ బందు అన్ని వర్గాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో బీసీలు మరో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలియపరిచారు. అట్టడుగు వర్గాలను మోసం చేసి తెలంగాణలో ప్రభుత్వం నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసుగాని శ్రీనివాస్ గౌడ్, భూపతి అప్పారావు, టీ. నరేంద్రబాబు,జలారపు శ్రీనివాస్, ఉబ్బనపల్లి వినీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం ప్రజల అభీష్టం మేరకు

# బీసీ వ్యక్తికే సీటు ఇప్పిస్తా

– మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి
– కొత్తగూడెం ఎమ్మెల్యే తీరుపై విరుచుకుపడ్డ కాంగ్రెస్ నేతలు
– ఎడవల్లికే టికెట్ కేటాయించాలంటూ నాయకుల సూచన

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 23 (మనంప్రతినిధి):** కొత్తగూడెం ప్రజల అభీష్టం మేరకు బీసీ వ్యక్తికి కాంగ్రెస్ అసెంబ్లీ టికెట్ ఇప్పించేందుకు కృషి చేస్తానని మాజీ కేంద్రమంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు రేణుకా చౌదరి కొత్తగూడెం కాంగ్రెస్ కార్యకర్తలకు హామీ ఇచ్చారు. బుధవారం టి పి సి సి కార్యదర్శి ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్బులో నిర్వహించిన ప్రజా చైతన్య సభకు మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కళ్ళు మూసుకుని పోయిన బిఆర్ఎస్ పార్టీ వాళ్లు 50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందని అడుగుతోందని, కాంగ్రెస్ పార్టీ నిర్మించిన రహదారుల మీదనే బిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఇప్పుడు తిరుగుతున్నారని, ఈ దేశాన్ని సంస్కరణ పదం వైపు నడిపించింది కాంగ్రెస్ పార్టీ అని రేణుక చౌదరి గుర్తు చేశారు. బిఆర్ఎస్ కొత్తగూడెం అసెంబ్లీ సీటుకు ప్రకటించిన అభ్యర్థి అన్నం పెట్టిన తల్లి లాంటి పార్టీని మోసం చేసిన మోసగాడని, ఆయన సుపుత్రుడి నిర్వాకం వల్ల, ఓ కుటుంబం నిలువునా బలైపోయిందని అలాంటి ఒక ఫోర్ ట్వంటీ కి బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడం సిగ్గుచేటైన విషయమని రేణుక ఘాటుగా విమర్శించారు. ఈ దేశంలో 50 శాతం మహిళలు సర్పంచులుగా, ప్రజాప్రతినిధులుగా , ఉద్యోగులుగా ఆనందంగా జీవిస్తున్నారంటే అది కేవలం కాంగ్రెస్ చేసిన మేలేనని రేణుక గుర్తు చేశారు. కొత్తగూడెం కాంగ్రెస్ టికెట్ బీసీ అభ్యర్థికే కేటాయించేలా కృషిచేసి ఎన్నికల ప్రచారానికి తిరిగి వస్తానని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని రేణుక చౌదరి సభికులను కోరారు. అనంతరం టి పి సి సి సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, తాను 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని భుజాన వేసుకొని మోస్తున్నానని, కష్టకాలంలో సైతం ఎన్నో అటుపోట్లనే ఎదుర్కొని కాంగ్రెస్ను ఈ నియోజకవర్గంలో బలమైన శక్తిగా తయారుచేసిన చరిత్ర తనదేనని ఎడవల్లి తెలిపారు. తాను ఇప్పటికే టికెట్ల విషయంలో మూడుసార్లు మోసానికి గురయ్యానని, కొత్తగూడెం అసెంబ్లీ సీటు విషయంలో కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల నుండి ఇక్కడ బీసీ అభ్యర్థులకే టికెట్ కేటాయిస్తుందని, అదే ఆనవాయితీగా తాను పార్టీకి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని ఈసారి కచ్చితంగా తనకే టికెట్ కేటాయించాలని ఆయన సభాముఖంగా కోరారు. ప్రస్తుత ఎమ్మెల్యే పాలనలో ప్రతి దానికి కొత్తగూడెం నియోజకవర్గం లంచాలకు కేంద్రం అయిందని, దళిత బంధుకు లంచం, బీసీ బందుకు లంచం, మైనార్టీ బందుకు లంచం ఉద్యోగుల పోస్టింగులకు లంచం ప్రతి పని లంచాల మయంగా మారిపోయిందని, ఇక్కడ ఎమ్మెల్యే లేడని అతని కొడుకే సూడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తూ ప్రజా కంటకుడిలా తయారయ్యాడని ఎడవల్లి ఘాటుగా విమర్శించారు. ఎమ్మెల్యే తనయుడు చేసిన నిర్వాకం వల్ల ఓ నిండు కుటుంబం అగ్నికి ఆహుతి అయిపోయిందని అంతటి చరిత్ర కలిగిన వ్యక్తికి తిరిగి అధికార పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించటం సిగ్గుచేటైన విషయమని ఎడవల్లి ఘాటుగా విమర్శించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అవినీతి రహిత నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని, ప్రజలు గౌరవప్రదంగా, ఎవరి సిఫారసులు లేకుండా వారి సొంతంగా కార్యాలయాలకు వెళ్లి పనులు చక్కబెట్టుకునేలా నీతి నిజాయితీ గలిగిన పాలనను అందిస్తానని ఎడవల్లి సభ ముఖంగా హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బీసీ జాతీయ నాయకులు కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ, కొత్తగూడెం సీటును బీసీలకు కేటాయింపచేసేందుకే తాను కొత్తగూడెం ప్రజా చైతన్య సభకు వచ్చానని, గతంలో తాను మన్మా వెంకటేశ్వరరావుకు సీటు ఇప్పించి ఇప్పుడు ప్రజల ముందు దోషిగా నిలబడ్డానని, బీసీ కోటా ప్రకారం కాంగ్రెస్ గత సభలలో నిర్ణయించిన నిర్ణయాలకు అనుకూలంగా కొత్తగూడెం నియోజకవర్గం బీసీలకు కేటాయించేలా ప్రయత్నం చేస్తానని కత్తి వెంకటస్వామి తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్ మాట్లాడుతూ, ఎలాంటి మచ్చలేని నాయకులకు అసెంబ్లీ టికెట్లు కేటాయిస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ ఒంటినిండా మచ్చలున్న వనమాకు సీటు కేటాయించటం ఎలా అర్థం చేసుకోవాలని సురేందర్ చురకలాంటించారు. ఎమ్మెల్యే కుమారుడు చేసిన ఘాతకానికి ఓ నిండు కుటుంబం బలైపోయిన విషయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎన్నటికీ మరువలేరని లక్కినేని చురకలాంటించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బతికించుకోవడానికి ఎడవల్లి ఎన్నో త్యాగాలు చేశారని అలాంటి వ్యక్తికే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు జలీల్ తో పాటు ఇతర నాయకులు ప్రసంగించారు. ప్రజా చైతన్య సభ సందర్భంగా కొత్తగూడెంలో రేణుక చౌదరికి ఓపెన్ టాప్ వాహనంలో భారీ ర్యాలీతో ఎడవల్లి నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రైల్వే స్టేషన్ నుండి, భారీ గజమాలతో రేణుక చౌదరిసన్మానించి ఊరేగింపుగా సభాస్థలి కొత్తగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీతో తీసుకొని వచ్చారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల అమరవీరుల స్థూపానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్, నాగండ్ల దీపక్ చౌదరి, సూరంపల్లి రామారావు, వర్గెల పూజ, జలీల్, రాయల శాంతయ్య, సత్యనారాయణ వెంకటేశ్వరరావు, మల్లికార్జున్, అంతోటిపాల్, బీసీ సంఘం జిల్లా నాయకులు పల్లపు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శంఖారావాన్ని జయప్రదం చేయాలి

### మండల అధ్యక్షుడు డాక్టర్ సమ్మయ్య



**మణుగూరు, ఆగష్టు 23 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సెప్టెంబర్ 3వ తేదీన హైదరాబాదులోని సరూర్ నగర్ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న పద్మశాలి శంకరామాన్ని విజయవంతం చేయాలని మణుగూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య కోరారు. సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని పద్మశాలి సంఘం భవనంలో మంగళవారం సాయంత్రం పద్మశాలి సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ మాచర్ల రామచంద్ర రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది . అనంతరం డాక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ, మనం ఎంతో మన వాటా అంతా అనే నినాదంతో మన ఐక్యతతో ఉండాలని రాజకీయంగా మనల్ని చిన్నచూపు చూస్తున్న వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని, మనం పార్టీలతో సంబంధం లేకుండా ఏ పార్టీ అయినా మన కుల అభ్యర్థికే మద్దతు తెలపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కోట శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, సహాయ కార్యదర్శి కొలిపాక ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెంకట్రావు, జి వి ,తుమ్మా లక్ష్మీనారాయణ ,ఎనగాల వెంకన్న ,జాగరపు కనకయ్య, ఆన బత్తుల వెంకన్న, సిరిపురం కోటేశ్వరరావు, ఆమంచి ప్రసాదు, కానూరు శ్రీనివాస్ కుల బంధువులు పాల్గొన్నారు.

## గుండాల ఆళ్లపల్లి మండలాలకు విద్యుత్ అంతరాయం



**ఆళ్లపల్లి ఆగస్టు 23 (మనం న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లా బుడిదంపాడు సబ్ స్టేషన్ లో 25 కెవి మరమ్మత్తుల వలన ఉమ్మడి గుండాల ఆళ్లపల్లి మండలాలకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## రైతుబంధు సంపూర్ణం

### కేసీఆర్‌కు ఎంఎల్సీ తాతామధు ధన్యవాదాలు



**ఖమ్మం, ఆగష్టు 23(మనం బ్యూరో) :** ఖమ్మం జిల్లా రైతాంగం పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, ఎంఎల్సి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు ధన్యవాదాలు తెలిపారు. 11వ విడతలో రూ.7624.74 కోట్లు రైతుల ఖాతాల్లోకి68.99 లక్షల మంది రైతులకు చెందిన 1.52 కోట్ల ఎకరాలకు పంపిణీ చేశారని, అత్యధికం నల్లగొండ జిల్లాలో 5 లక్షల 8756 మంది రైతులకు రూ.609.67 కోట్లు అని, అత్యల్పం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 35,879 మంది రైతులకు రూ.33.60 కోట్లు అని తెలిపారు. తెలంగాణలో రైతును రాజును చేయాలన్న సంకల్పంతో కేసీఆర్ ముందుకు సాగుతున్నారని, ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ పూర్తి చేసిన గొప్ప నాయకుడు, రైతు భాందవుడు కెసిఆర్ అని తెలిపారు. రైతుబంధు మొదలుపెట్టినప్పుడు ఎన్నికల కోసం అని విమర్శించారని, 11వ విడత రైతుబంధు విజయవంతంగా పూర్తిచేసి ఇప్పటి వరకు మొత్తం రూ.72,815.09 కోట్లు నేరుగా రైతుల ఖాతాలలోకి వేయటం స్వంతంత్ర భారత చరిత్రలో ఒక రికార్డు అని తలెఇపారు. అన్నదాతల గుండెల్లో కేసీఆర్ చిరస్థాయిగా నిలుస్తారన్నారు. అన్నం పెట్టే అన్నదాతకు ఆసరాగా నిలవాలన్నదే కేసీఆర్ తపన అని, దేశంలో ఉచిత కరంటు, సాగునీళ్లు, రైతుబంధు, రైతుభీమా పథకాలతో పాటు వంద శాతం పంటలు కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ మేరకు ఖమ్మం జిల్లా రైతాంగం పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని మధు పేర్కొన్నారు.

## దరఖాస్తులు సమర్పించిన మట్టా దంపతులు

**సత్తుపల్లి, ఆగష్టు 23(మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసేందుకు డాక్టర్ మట్టా దయానంద్, నాయరాలు డాక్టర్ మట్టా రాగమయి బుధవారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్ గాంధీ భవన్‌లో దరఖాస్తు అందచేశారు.



## అభ్యర్థత్వాన్ని ఖరారు చేయాలని దరఖాస్తు



**సత్తుపల్లి, ఆగస్టు 23(మనం న్యూస్)** :హైదరాబాద్ గాంధీ భవన్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నుండి ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేయయుటకు బుధవారం గాంధీ భవన్ లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రేకు దరఖాస్తులు సమర్పించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయ్ బాబు స్థానిక వార్డు కౌన్సిలర్లు పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్

## ఆసరా పెన్షన్ల అందజేయటలో దేశానికే ఆదర్శం

## – రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూర్, ఆగస్టు 23 (మనం న్యూస్):** దివ్యాంగుల జీవితాల్లో కేసీఆర్ వెలుగులు నింపారని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, నీటి పారుదల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో బుధవారం ఆసరా పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం 4016 కు పెంచుతూ మంజూరి చేసిన పత్రాలను, కళ్యాణ లక్ష్మి చెక్కులను కలెక్టర్ తో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసరా పెన్షన్ల అందజేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శప్రాయమని ఎవరు పెంచమని అడగకముందే అన్ని తానై అందజేస్తున్న ముఖ్యమంత్రికి రుణపడి ఉండాలని మంత్రి అన్నారు. 200 పెన్షన్ నుండి 4016 కు పెంచిన మనసున్న మహానేతని, పెన్షన్లు అత్యధికంగా అందజేస్తూన రాష్ట్రంగా అభివృద్ధి పథంలో నడుస్తుందని 5 లక్షల 50 వేల మంది నియోజకవర్గంలో లబ్ధి పొందుతున్నారని 50 లక్షల 33 కోట్లు ఖర్చు అవుతుందని  సుమారు6 వేల మందికి నియోజకవర్గంలో అందిస్తున్నామని 60 లక్షల రూపాయలు అదనంగా వస్తుందని సంవత్సరానికి 7 కోట్ల 22 లక్షలు అవుతుందని మంత్రి అన్నారు. దివ్యాంగులకు 100 నాలుగు గిరికల మోటర్ వాహనాలను త్వరలో అందజేయనున్నట్లు 13 కోట్ల 2 లక్షల రూపాయలుఅవుతుందని తెలిపారు. గతంలో ట్రస్ట్ నుండి కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని, కెసిఆర్ కుటుంబ పెద్దగా అందరినీ కాపాడుకుంటున్నాడని కరోనా సమయంలో కూడా పెద్దగా ప్రాణ నష్టం జరగకుండా అన్ని విధాలుగా వైద్య సౌకర్యాలు కల్పించారని ఖర్చులతో 40 లక్షలతో ఆనందయ్య మందును పంపిణీ చేశారని తెలిపారు. తొర్రూర్ లో 108 అత్యవసర సేవలకు అంబులెన్స్ ను కూడా అందజేయమైనదని, 4 కోట్ల రూపాయలతో 20వేల మందికి నియోజకవర్గంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందజేస్తున్నట్లు, 6 కోట్ల రూపాయలతో కుట్టు మిషన్ల శిక్షణను నడిపిస్తూ భోజన సౌకర్యాన్ని కల్పిస్తూ కుట్టు మిషన్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ పొందిన వారికి వచ్చేనెల 8న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. 79 వేల మంది ఉపాధి కూలీలకు 300 రూపాయలతో టిఫిన్ బాక్స్ కిట్లను అందజేసినట్లు తెలిపారు. పాలకుర్తిలో మరొకసారి దీవించాలని



మంత్రి కోరారు. 40 శాతం వికలాంగత్వం ఉన్న ప్రతివారికి పెన్షన్లు అందజేస్తామని మరి కొద్ది రోజుల్లో ఆన్లైన్ సైటు ఓపెన్ కాబోతుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మితో 1లక్ష 16లు పెండ్లికి అందజేస్తూ పెద్ద దిక్కు అవుతూ తల్లిదండ్రుల గుండెల భారాన్ని దించిన కార్యదీక్షుడు కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్లు పాలించి చేసిన అభివృద్ధి చెప్పాలన్నారు. గ్రామాల వారిగా గృహలక్ష్మి లిస్టు తయారుచేసి పంపాలని 36 కోట్లతో ఐదు ఎకరాలలో వంద పడకల ఆస్పత్రిని అన్నారం రోడ్ లో నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగాజిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ 2 1/2 కుటుంబాలు జిల్లాలో ఉండగా 1 లక్ష.17 వేల మంది అనగా 40 శాతం కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పెన్షన్లను మరియు సంక్షేమ ఫలాలు పొందుతున్నారని 28 కోట్లు నెలకు జిల్లాకు వస్తున్నాయని15 వేల 600మంది పెన్షన్ లబ్ది దారులు ఉన్నారని 6కోట్ల 27లక్షలు వస్తూన్నాయని ఎలాంటి ఇబ్బందులు జరగకుండా స్లాట్ బుకింగ్ లు కూడా డివిజన్ల వారిగా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ కే శశాంక తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,ఎంపీపీ చిన్న అంజయ్య,జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,పెద్ద వంగర ఎంపీపీ ఈదురి రాజేశ్వరి,దేవస్థాన కమిటీ చైర్మన్ శర్మ, డిఆర్డిఓ సన్యాసయ్య,అడిషనల్ డిఆర్డిఓ సట్ల వెంకట్,ఆర్డీవో నరసింహ,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,వార్డ్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, మండల నాయకులు ప్రజా ప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం సైనికుల్లా కష్టపడాలి

## తొర్రూరు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి



**తొర్రూర్, ఆగస్టు 23( మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా కష్టపడి పని చేయాల నితొర్రూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి అన్నారు. బుధవారం తొర్రూరు మండలంలోని గుడిబండ తండా గుర్తురు ఫతేపురం, గ్రామాలలో మండల అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా నియామకం చేశారు. ఈ సందర్భంగా జక్కుల రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పార్టీ బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నూతనంగా నియమించిన గ్రామ కమిటీ సభ్యులకు సూచించారు. గుర్తురు గ్రామ పార్టీ అధ్యక్షుడు కాసర్ల రంగయ్య, ప్రధాన కార్యదర్శిఈదునూరి మధు, గుడిబండ తండా గ్రామ అధ్యక్షులు చిది మల్ల జితేందర్, ప్రధాన కార్యదర్శి గూగులోతు వెంకన్న పత్తేపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ఇట్టే రెడ్డి ప్రధాన కార్యదర్శి జంగం అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కమిటీ కోఆర్డినేటర్లు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్, కాందాడి అచ్చిరెడ్డి, మేకల కుమార్, జాటోత్ రవి నాయక్,కాందాడి అశోక్ రెడ్డి,దేవరకొండ శ్రీనివాస్మంద నరేందర్ రెడ్డి,లాక్య నాయక్, దీకొండ మధు రాయపల్లి రాజు, బోలగాని స్వర్ణ పాల్గొన్నారు

# చంద్రుడిపై మన అడుగు అద్భుత విజయం

## –మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొర్రూర్, ఆగస్టు 23( మనం న్యూస్):** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన మూన్ మిషన్ చంద్రయాన్–3 విజయవంతమవడం చరిత్రలో అత్యంత అద్భుత విషయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు అన్నారు. బుధవారం సాయంత్రం 6.04 గంటలకు ల్యాండర్ విక్రమ్ చంద్రుడి దక్షిణ ధృవంపై సాఫ్ట్ ల్యాండ్ అయ్యింది. దీంతో ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచింది. చంద్రుడి పై మన తొలి అడుగు పడింది. ఇది మన పయనానికి దారి తీస్తుంది. భవిష్యత్తులో మరిన్ని విజయాలకు అంకురార్పణ జరిగిందన్నారు. ఇది భారత జాతి గర్వించదగ్గ విషయంగా పేర్కొన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు మంత్రి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# కోటి మొక్కలు నాటే కార్యక్రమం విస్తృతంగా చేపట్టాలి....

**మహబూబాబాద్, ఆగస్టు 23(మనం న్యూస్):** జిల్లాలో స్వతంత్ర భారత్ వజ్రోత్సవాల్లో భాగంగా ఈ నెల 26వ తేదీన కోటి మొక్కల నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.బుధవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో హరితహారం బీసీ సంక్షేమం క్రింద లక్ష రూపాయల చెక్కుల పంపిణీ గృహలక్ష్మి వంటి పథకాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు లక్షల 48 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళిక చేపట్టడం జరిగిందన్నారు. అందుకు అధికారులు నర్సరీలను సందర్శించి మొక్కలను పరిశీలించుకోవాలని మొక్కలు లేని చోట అధికారులు ఫారెస్ట్ అధికారులను సంప్రదించాలన్నారు.ఈనెల 26వ తేదీన ముఖ్యమైన అతిథులను ఆహ్వానించాలని వారు నాటేందుకు మొక్కలు ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు.ఇప్పటివరకు మొక్కలు నాటేందుకు గుంతలు తీయించే కార్యక్రమం పూర్తయింది అన్నారు.నాటిన మొక్కలకు బోర్డులు



పెట్టించాలన్నారు అదే రోజు వీడియో కాన్ఫరెన్స్ ఉన్నందున నాటిన మొక్కల లక్ష్యాల పై త్వరితగతిన నివేదిక అందించాలన్నారుఅనంతరం బీసీ సంక్షేమం క్రింద ఒక లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమం సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని ప్రతి నియోజకవర్గానికి 300 చెక్కులు పంపిణీ చేయవలసి ఉన్నందున కార్యక్రమాన్ని వేగవంతంగా చేపడుతున్నామన్నారు ప్రతి చెక్కు ను పంపిణీ చేసిన అనంతరం ఆ రోజు నుండి నెల రోజుల్లో గ్రౌండింగ్ చేయాలన్నారు.గృహ లక్ష్మీ పథకం పై మాట్లాడుతూ రెండు రోజుల్లో పరిశీలన కార్యక్రమం ముగించాలన్నారు ఆర్డీవోలు నియోజకవర్గ స్థాయి అధికారులు పర్యవేక్షణ చేపట్టాలన్నారు ముందుగా మండలానికి 20 నుండి 30 లోపుగా ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జడ్పీ సీఈఓ రమాదేవి డిఆర్డిఓ సన్యాసయ్య ఆర్ డి వో లు అలివేలు నరసింహారావు జిల్లా అధికారులు మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొజెక్టర్  బోధనతో విద్యార్థులకు సులభం



**కురవి, ఆగస్ట్ 23 (మనం న్యూస్):** ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా విద్యా బోధన చేయడం వలన విద్యార్థిని, విద్యార్థులు సులభంగా ఆకర్షితులవుతున్నారని మండల విద్యాధికారి పూల్ చంద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని  ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన బోధన సౌకర్యార్థం ప్రధానోపాధ్యాయులు సావిత్రి రూ.25000 వ్యయంతో  పాఠశాలకు ప్రొజెక్టర్ అందజేశారు. పాఠశాల బృందం ఆధ్వర్యంలో విద్యార్థిని ,విద్యార్థులకు టై ,బెల్టులు అందించారు.ఈ సందర్భంగా  ఎంఈఓ మాట్లాడుతూ .. ప్రైవేటు పాఠశాల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలో  నాణ్యమైన , ఆకర్షణీయమైన విద్యా బోధనలు అందించేందుకు  ప్రొజెక్టర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం గ్రామ సర్పంచి పద్మ నరసింహారావు రూ. 5వేలు, ఉప సర్పంచ్ సంగెం భరత్ రూ.2 వేలు, పాఠశాల చైర్మన్ కిన్నెర ఉపేందర్ రూ.2వేల రూపాయలను ప్రకటించారు. పాఠశాల  ఉపాధ్యాయ బృందాన్ని ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో నోడల్ హెచ్ఎం  జయ సాగర్, ఉపాధ్యాయులు మల్లయ్య, నిరంజన్ రెడ్డి, భాస్కర్, లక్ష్మీ దుర్గ, రవి, పిఆర్పి వెంకన్న, విద్య పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి జర్నలిస్టుల వినతి

**తొర్రూరు, ఆగస్టు 23(మనం న్యూస్):** తొర్రూర్ పట్టణం, మండల స్థాయికి చెందిన వర్కింగ్ జర్నలిస్టులు బుధవారం పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, నీటిపారుదల శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుని వారి స్వగృహం అయిన పర్వతగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు లేదా డబుల్ బెడ్ రూములను మంజూరు చేయించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ స్థానిక వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూములను మంజూరు చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు వెల్తూరి పూర్ణ రామచందర్, మహమ్మద్ అమీర్, కుక్కల కృష్ణ,ధారావత్ రాజేందర్, పందుల బిక్షపతి, పెంతోట కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగులు

**దంతాలపల్లి, ఆగస్టు23 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు నాలుగు వేల పదహారు రూపాయల పెన్షన్ పెంచడం హర్షణీయమని వికలాంగుల హక్కుల పోరాట సమితి వి హెచ్ పి యస్ ఆధ్వర్యంలో వేములపల్లి గ్రామం లో దివ్యాంగుల అధ్యక్షురాలు గుమ్మడవెల్లి చంద్రకళ,గుండగాని పుష్ప కెసిఆర్ చిత్ర పటానికి  గ్రామపంచాయతీ ఆవరణంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దవ్యాంగులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్యస్ ప్రభుత్వం మా దివ్యాంగుల బాధలను అర్థం చేసుకొని పెన్షన్ ను మూడు వేల నుండి నాలుగువేల రూపాయలకు పెంచిందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, బిఆర్యస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్యస్ మండల ప్రధాన కార్యదర్శి గుండగాని యకయ్య, సర్పంచ్ వసంత, ఉప సర్పంచ్ సందు లింగయ్య, దివ్యాంగుల, హైమవతి, సతీష్, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు ఎన్నికల విధులను పటిష్టంగా నిర్వహించాలిః కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, ఆగస్టు,22(మనం ప్రతినిధి):** ఎన్నికల విధులు కేటాయించిన నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.మంగళవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఎన్నికల విధులు. నిర్వహించేందుకు 19 విభాగాలకు అధికారులను నియమిస్తూ సమన్వయంతో విధుల నిర్వహణలో చేపట్టాల్సిన బాధ్యతాయుత పనులను తెలియజేసారు.ఎం.సి.సి. అధికారిగా పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్ ను,పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ అధికారిగా జడ్పి సి.ఈ.ఓ.రమాదేవితో పాటు జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి హైమావతి లకు విధులు కేటాయించారు. అలాగే ఇటిపిబిఎస్ అధికారిగా గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్ కు, మెటీరియల్ అధికారిగా జిల్లా పంచాయతీ అధికారి నర్మద, ఎన్నికల నిర్వహణకు శిక్షణ అధికారిగా జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సూర్యనారాయణ, హెచ్.ఆర్.అధికారిగా ముఖ్య ప్రణాళిక అధికారి పి. సుబ్బారావు ను, సంక్షేమ అధికారిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్,వోటింగ్, పోలింగ్ సిబ్బంది ఏర్పాటుకు జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి, ఫిషరీస్ అధికారిణి నాగమణి, ఈ.వి.ఎమ్., వి.వి.పాట్ లకు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్.రవాణాకు జిల్లా రవాణా అధికారి రమేష్ రాథోడ్,స్వీప్ అధికారిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, లా అండ్ ఆర్డర్ అధికారిగా అదనపు ఎస్పీ చెన్నయ్య, బ్యాలట్ పేపర్ అధికారిగా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నరసింహ మూర్తి, మీడియా కోఆర్డినేషన్ అధికారిగా డి.పి.ఆర్.ఓ. శ్రీనివాసరావు, ఐటి అధికారిగా ఈ.డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, అబ్జర్వర్ లకు కో ఆర్డినేషన్ అధికారిగా ఈడీ ఎస్సి కార్పొరేషన్ అధికారి బాలరాజు, ఫిర్యాదులు పై స్పందించుటకు సి.పి.ఓ.కార్యాలయ అధికారిని విజయలక్ష్మి, ఏఎంటి అధికారులు గా మహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు, తొర్రుర్ ఆర్డీఓ నరసింహారావు, కమ్యూనికేషన్స్ అధికారిగా జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికారడ్స్ సహాయ సంచాలకులు నర్సింహ మూర్తి లను నియామకం చేశారు.నియమించిన అధికారులు ఎన్నికల విధులను పారదర్శకంగా, జవాబు దారితనంతో అంకితభావంతో పనిచేయాలన్నారు.ములుగు నియోజకవర్గంలోని గంగారాం, ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలాలలో సిగ్నల్స్ పై ఆయా ప్రాంతాలలో దృష్టి పెట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పి సి.ఈ.ఓ. విధులు కేటాయించిన సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూముల సంరక్షణకు హద్దులు ఏర్పాటు చేయాలిః కలెక్టర్



**మహబూబాబాద్, ఆగస్టు 23(మనం ప్రతినిధి):** జిల్లా అటవీ భూములకు పంపిణీ చేయబడిన సాగు భూములకు హద్దులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో అటవీ భూముల హద్దుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీశాఖ అధికారులు రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు బృందాలుగా ఏర్పడి అటవీ భూములకు హద్దులు ఏర్పాటు చేయాలన్నారు.జిల్లాలో 67, ఎకరాలకు 24 వేల మందికి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి పంపిణీ చేసిన భూముల ప్రకారంగా హద్దులు ఏర్పాటు చేయాలన్నారు ఉపాధి హామీ పథకం కింద స్ట్రంచి కొట్టించాలన్నారు.జిల్లా అటవీ శాఖ అధికారి రవి కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో 1263 కిలోమీటర్ల అటవీ భూములకు హద్దు ఉన్నదని అందులో 150 కిలోమీటర్ల వరకు హద్దులు గుర్తించడం జరిగిందన్నారు మిగిలిన వాటికి కూడా హద్దులు గుర్తించాల్సి ఉన్నందున గ్రామస్థాయిలో తీర్మానం చేపట్టి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు తిరిగి అటవీ భూములను అతిక్రమించిన పోడు సాగు చేయుటకు ప్రయత్నించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయాలన్నారు.అటవీ భూములను గుర్తించేందుకు సరిహద్దుల చెట్లకు రంగులు వేయించడం స్ట్రంచ్ తీయించడం వంటివి చేపట్టాలన్నారు.తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో గ్రామాలలో ప్రచారం చేపించాలని డిపిఆర్ఓ ను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ అదనపు ఎస్పీ చెన్నయ్య జడ్పి సీఈవో రమాదేవి డిఆర్డిఏ పిడి సన్యాసయ్య జిల్లా అధికారులు పోలీసు అధికారులు అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాను సందర్శించిన డైరెక్టర్



**మణుగూరు ఆగస్టు 23 (మనం న్యూస్)** : డైరెక్టర్ (ఈ,ఎమ్) డి సత్యనారాయణ రావు తమ అధికారిక పర్యటన లో భాగంగా ముందుగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో సంబంధిత అధికారులతో కలిసి, బుధవారం నాడు పికేఓసి –2 మరియు పికేఓసి – 4 వ్యూ పాయింట్ ను సందర్శించడం జరిగింది.ఈ పర్యటనలో భాగంగా పికేఓసి – 2 మరియు పికేఓసి –4 గని వ్యూ పాయింట్ ద్వారా – సందర్శించి బొగ్గు మరియు ఓబి వెలికితీత ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పికేఓసి ప్రాజెక్ట్ కార్యాలయంలో ఆయా గనుల మరియు విభాగాల అధికారులతో జరిపిన సమావేశంలో మాట్లాడుతూ భారీ యంత్రాల పని గంటలను 14 గంటల నుండి 18 గంటల వరకు పెంచుకుంటూ, భారీ యంత్రాలను (హెచ్ ఈ ఎమ్ ఎమ్) నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మరమ్మతులు చేయాలని, పికేఓసి లో పంపుల పంపింగ్ కెపాసిటీ పెంచుకోవాలి. అలాగే ఎక్కువ పంపులు పెట్టి నీటిని బయటికి పంపించేలా ఏర్పాట్లు చేసుకొని ఉత్పత్తికి ఆటంకం లేకుండా చూడాలని అధికారులను సూచించారు. సోలార్ ప్లాంట్ పని చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ , ఎసీ టు డైరెక్టర్ (ఈఎం) శ్రీ వి రావు , ఏరియా ఇంజినీర్ నర్సీ రెడ్డి , పిఓ పికేటేసి టి లక్ష్మీపతి గౌడ్, పిఓ ఎంఎన్ఆసి శ్రీనివాస చారి, ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్రుడు, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఎంఎన్ఐఓసి రవీందర్ , ఓసి–2 మేనేజర్ (ఆపరేషన్స్) డి శ్రీనివాస్ , సర్వే అధికారి చిట్టా శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# సవరణలకు సమయముంది... సహకరించండిః కలెక్టర్



**మహబూబాబాద్, ఆగస్టు,23(మనం ప్రతినిధి):** ఓటర్ల జాబితా ముసాయిదా పై అభ్యంతరాలుంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు.బుధవారం ఐ.డి.ఓ.సి. కలెక్టర్ సమావేశ మందిరంలో ఓటర్ జాబితా ముసాయిదా పై అఖిల పక్ష పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటర్ల జాబితా ముసాయిదా పై అభ్యంతరాలు అందించేందుకు పార్టీ ప్రతినిధులకు ఆగస్టు 21వ తేదీన సి.డి.రూపంలో అందించామని, నెలరోజుల్లోగా ( సెప్టెంబర్ 19వ తేదీ లోగా) సవరణకు అవకాశమున్నందున నియోజకవర్గ స్థాయిలో పరిశీలన చేసిన నివేదిక అందించాలన్నారు. అందించిన నివేదికను సెప్టెంబర్19వ తేదీ నుండి అక్టోబర్ 4వ తేదీలోగా సవరణ చేపట్టి పబ్లిష్ చేయాల్సి ఉందన్నారు పార్టీ ప్రతినిధులకు హార్డ్ కాపీ ని కూడా అందిస్తామని నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు.జిల్లాలోని 12 మండలాలలో 531 పోలింగ్ కేంద్రాలకు 539 జనాభా ప్రాతిపదికన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.బి ఎల్ ఓ స్థానంలో జూనియర్ పంచాయతీ సెక్రటరీలను నియమించడం జరిగిందన్నారు.ఫారం –7ద్వారా డూప్లికేట్ మృతుల ఓటర్లను తొలగించవచ్చునన్నారు. అదేవిధంగా దివ్యాంగుల ఓటర్లను కూడా గుర్తించాలని కర్ణాటక రాష్ట్రంలో ఐదు శాతం ఉపయోగించుకున్నారని తెలియజేస్తూ హోమ్ ఓటింగ్ కు అవకాశం ఉందన్నారు.యువ ఓటర్ల సంఖ్య తక్కువగా ఉన్నందున కళాశాలల్లో ప్రచారం చేపట్టామని, 5కే రన్ నిర్వహించి ప్రచారం చేసామని తెలియజేశారు యువ ఓటర్లలో మగవారి కంటే ఆడవారి సంఖ్య తక్కువగా ఉందన్నారు.గత రెండు సంవత్సరాల నుండి తొమ్మిది వేల ఓటర్ గుర్తింపు కార్డులు వస్తే ఈ సంవత్సరం 31 జులై వరకు ఏడు నెలల్లో 20వేలు ఓటర్ గుర్తింపు కార్డులు వచ్చినట్లు తెలిపారు.ఇంటి నెంబర్ లేని వారికి ఓటు హక్కు కల్పించేందుకు పక్క ఇంటి నెంబరు తో బై వన్ ఇవ్వాలని సూచించారు ఒక పోలింగ్ కేంద్రం నుండి మరొక పోలింగ్ కేంద్రానికి ఓటర్ల మార్పు కొరకు ఫారం 8 ద్వారా చేపడతామన్నారు కొత్తగా ఓటర్ నమోదుకు ఫారం ఆరు ద్వారా స్వీకరించవలసి ఉన్నదన్నారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు అలివేలు నరసింహ రావు అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జమాల్ ఖాన్ కు ఆయుర్వేద వైద్య రత్న అవార్డు



**బూర్గంపహాడ్, ఆగస్టు 23 (మనంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఎన్నో ఏళ్లుగా ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ జమాల్ ఖాన్ వైద్యం చేస్తున్నారు.ఎన్నో రకాల రోగాలకు ఆయుర్వేద వైద్యం చేసి చాలా మంది ప్రాణాలు కాపాడేరు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆయుర్వేద వైద్య రత్న అవార్డు లభించింది. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండలం పరిధిలోని సారపాక గ్రామం లో గల మజీద్ ఏ సాజిద అధ్యక్షులు షేక్ యాకూబ్, అఖిల భారత యువజన సమైఖ్య జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జహూర్,డాక్టర్ జమాల్ ఖాన్ అవార్డు అందుకున్న శుభ సందర్భంగా డాక్టర్ జమాల్ ఖాన్ హాస్పిటల్ (ఎట్టపాక) కు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పూల మాల వేసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం ఇవ్వరాదు

## భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్




**భద్రాచలం, ఆగస్టు 23 (మనంన్యూస్):** లాడ్జి నిర్వాహకులతో భద్రాచలం పోలీసుల మీటింగ్భద్రాచలంలోని వివిధ లాడ్జిల యజమానులు నిర్వాహకులతో భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్, ఐపీఎస్ కోఆర్డినేషన్ మీటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగింది, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని, లాడ్జిలో జరిగే అనుమానాస్పద విషయాలు ఏమైనా గ్రహిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.అసాంఘిక కార్యకలాపాలకు సహకరిస్తున్నరని పోలీసు దృష్టికి వస్తే లాడ్జి యజమానులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు.లాడ్జికి వచ్చే కస్టమర్స్ యొక్క పూర్తి వివరాలను బుక్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పోలీసువారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో భద్రాచలం సీఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐ మధు ప్రసాద్, భద్రాచలం లాడ్జిల యజమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మెచ్చాకు శుభాకాంక్షలు తెలిపిన మండల యువ నాయకుడు వేముల హరీష్



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 23 (మనం న్యూస్)** : అశ్వరావుపేట అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును తెలంగాణ ముఖ్యమంత్రి కలవుకుంట్ల చంద్రశేఖర రావు ప్రకటించడం పట్ల మండల యువ నాయకుడు వేముల హరీష్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే స్వగృహమైన తాటిసుబ్బన్నగూడెంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేముల హరీష్ మాట్లాడుతూ... మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధి, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు కృష్ణారెడ్డి, నేరెళ్ల లాలయ్య, కట్ట శివ, బోయినపల్లి సుబ్బారావు, మారుతీ రాములు, నున్న గోపాలరావు, షేక్ బుడెన్, సున్నం ప్రసాద్, తగిర్ష వెంకటేశ్వరరావు, కొండలు, కిసరి శీను, వెంకటేశ్వర్లు,బేతి శివ, రఫీ, యాకూబ్, కుక్కముడి శివాజీ, పాల్గొన్నారు.

# సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని విజయవంతం చేయండి : అర్చకులు ఈశ్వరయ్య

**కరకగూడెం, ఆగస్టు 23 (మనం న్యూస్)**: కరకగూడెం మండల పరిధిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శుక్రవారం నాడు సామూహిక వరలక్ష్మీ వ్రతం జరుగుతుందని మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భూదేవి శ్రీదేవి సమేతంగా అష్టైశ్వర్యాలు ఆరోగ్యం శుభాలు కలిగే విధంగా వెంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించడం జరుగుతుందని శుక్రవారం పర్వదినం వరలక్ష్మీ వ్రతం చేపట్టేవారు ఆలయానికి వచ్చి వరలక్ష్మీ వ్రతంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నామని అన్నారు. వరలక్ష్మి వ్రతం ఆచరించడం వలన ఇంట్లో అష్టైశ్వర్యాలు చేకూరుతాయని పురాణాలలో ఉందని తెలిపారు. మహిళలు పూజకు అవసరమయ్యే అన్ని రకాల వస్తు సామాగ్రి తీసుకో రాగలరని తెలిపారు.



# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

## టీయూడబ్ల్యూజె (ఐజెయూ)రాష్ట్ర నాయకులు రమణా రెడ్డి

**భద్రాచలం, ఆగస్టు 23 (మనంన్యూస్)** : జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని టీ యూ డబ్ల్యూ జె (ఐ జె యూ) రాష్ట్ర నాయకులు బి. వి. రమణా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యతిరేక వార్తలు వ్రాసే జర్నలిస్ట్ లకు ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తామని సి ఎం మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొబగాపు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, నిజాన్ని నిర్భయంగా వ్రాసే హక్కు జర్నలిస్ట్ లకు ఉంటుందని, వ్రాయవద్దని కెసిఆర్ డిమాండ్ చేయడమంటే జర్నలిస్ట్ లను బ్లాక్ మెయిల్ చేసినట్లే నని అన్నారు.వ్యతిరేకంగా వార్తలు రాసే జర్నలిస్ట్ లకు పథకాలు కట్ చేస్తామని చెప్పినట్లుగా, ప్రతిపక్షం ఎమ్మెల్యే లకు కూడా నిధులు ఇవ్వకుండా వుంటారా..? అని ప్రశ్నించారు. జర్నలిస్ట హక్కులు ఎలా సాధించుకోవాలో యూనియన్ కు తెలుసని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ అధ్యక్షులు తోకల నాగేశ్వరావు, దుద్దుకూరి జ్ఞానేందర్, దిలీప్ కుమార్, క్రాంతి కుమార్, లక్ష్మి నరసింహ నాయుడు, బాబు, జగన్, దుర్గారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పేరుకే భగీరద నీళ్లు.. ప్రతి నెలా ఇదే తంతు

**బూర్గంపహాడ్, ఆగస్టు 23 (మనంన్యూస్)**: బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పంచాయితీ లో గల రాజీవనగర్ కాలనీ కి సుమారు 20 రోజులుగా మెషిన్ భగీరద నీళ్ల రాని పరిస్థితి పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు ఎందుకింత నిర్లక్ష్యం నాణ్యత లేని పైప్ లైన్లు అరకొర రిపేర్లుమటి మాటికీ పైప్ లైన్ డామేజిలు, రిపేర్లు ఇంకెంత కాలం ఈ కష్టాలు అంటున్న రాజీవ్ నగర్ కాలనీ వాసులు.పేరుకె భగీరద నీళ్ల కానీ ప్రతి నెలా ఇదే తంతు రిపేర్లు, డామేజి ల పేరుతో వారల తరబడి నీళ్ల రాని సంఘటనలు ఇకనైనా సంబంధిత అధికారులు చర్య తీసుకుని శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రేగాను ఢీకొట్టే నాయకుడు ఎవరు ?

## రేగా చేసిన అభివృద్ధి వారి విజయ సోపానం



**మణుగూరు, ఆగస్టు 23(మనం న్యూస్)** : తెలంగాణలోని రాజకీయాలన్నీ ఈనాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా వైపు చూస్తున్నాయి. అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఒక ప్రత్యేక స్థానం ఉంది. రాబోవు సార్వత్రిక ఎన్నికలను బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ పొందిన రేగా కాంతారావు సునాయాస విజయం సాధిస్తారని ప్రజలు అనుకుంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధికై బిఆర్ఎస్ పార్టీలో చేరి పినపాక నియోజకవర్గం అన్ని మండలాలలో నాయకులు, కార్యకర్తలతో అనునిత్యం సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు దూసుకుపోతున్నారు. ప్రత్యర్థి ఎవరైనా విజయం రేగా కాంతారావుని వరిస్తుందని మండలంలో పెద్ద ఎత్తున ఇప్పటికే చర్చ మొదలైంది. ఏ ఏ మండలాలకు ఏం అవసరమో తను దగ్గరుండి పరిశీలించి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నారు. కోట్ల రూపాయల నిధులతో అంతర్గత రహదారులు మండల కేంద్రం నుండి ప్రతి పల్లెకు రహదారిని మంజూరు చేయించి మరికొన్నిటిని పూర్తిచేయించారు. అభివృద్ధితోపాటు, సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేసి ప్రతి ఒక్క కుటుంబానికి బద్ధి చేరే విధంగా దేగా ప్రణాళికలను రూపొందించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని మండలాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంజూరు చేయించి అనారోగ్యం పాలై ఆర్థికంగా చితికిపోయిన వారికి చేదోడుగా నిలిచారు. అభివృద్ధిలో సైతం తనదైన ముద్రవేసిన రేగా ప్రత్యర్థి గుండెల్లో భయాన్ని సైతం మొలకెత్తించారు. ఎప్పటికప్పుడు నూతన ఉత్సాహంతో ముందుకెళ్తూ అభివృద్ధే తారక మంత్రమంటూ ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తున్న రేగా కాంతారావుకు అసలు ప్రత్యర్థి లేడంటూ నియోజకవర్గ ప్రజలు వారి అభిప్రాయాన్ని తెలియజేశారు.

# భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం



**బూర్గంపహాడ్, ఆగస్టు 23 (మనంన్యూస్)**: బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారాపాక గ్రామం లో గల పార్టీ కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు బీరకాయ సాయి శీను అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా ఒరిస్సా రాష్ట్ర శాసనసభ్యులు శ్రీ ముఖేష్ మహా లింగ హాజరై మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా మహాలింగ మాట్లాడుతూ ఎన్నికలు త్వరలో ఉన్నందున పార్టీని క్రింది స్థాయి నుంచి బలోపేతం చేయుట కొరకు మండల పూర్తి కార్యవర్గం నియామకం తోపాటు శక్తి కేంద్ర ఇన్చార్జి కో ఇన్చార్జ్ నియామకం అలాగే మండలంలోని మొత్తం పోలింగ్ బూత్ కమిటీలు నియామకం పేజీ ఇన్చార్జి నియామకం పూర్తిచేసి అందరిని యాక్టివ్ చేయాల్సిందిగా నాయకులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో కుటుంబ పాలనకు అంతమొందించేందుకు బిజెపితో కలిసి రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అన్న ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ మనకి కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో మూడు డోసుల వ్యాక్సిన్ ఉచితంగా అందించారని ఒక్కో డోస్ వ్యాక్సిన్ సుమారు 5000 రూపాయలు ఉంటుందని మూడు దపాలుగా వేసిన వ్యాక్సిన్ 15 వేల రూపాయలను కూడా ఉచితంగా ప్రతి వ్యక్తికి ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఇటువంటి మరెన్నో అంశాలను తెలియపరుస్తూ అన్నింటినీ పార్టీ శ్రేణులు ప్రతి ఓటరుకు చేర్చాల్సిందిగా పిలుపునిచ్చారుఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో దేశంలోని ఏడు రాష్ట్రాల నుంచి బిజెపి ఎమ్మెల్యేలు 119 మంది ఒక్కొక్కరు ఒక్కొక్క నియోజకవర్గానికి వచ్చారని అందులో భాగంగా పినపాక నియోజకవర్గం లో ఒరిస్సా ఎమ్మెల్యే ముకేష్ మహాలింగ బూర్గంపహాడ్ మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా రావడం జరిగిందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట రెడ్డి తెలియజేశారు. ముఖేష్ మహాలింగ కోరిక మేరకు పార్టీ శ్రేణులు అందరూ బూతు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో విజయభావుట ఎగరవేయాల్సిందిగా కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వినర్ ముస్క్ శ్రీనివాసరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాంనాయక్ అసెంబ్లీ కన్వీనర్ పున్నాం బిక్షపతి యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, మొరంపల్లి బంజర్ సర్పంచ్ దివ్యశ్రీ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ మాజీ కన్వీనర్ బాలు నాయక్, రాష్ట్ర నాయకులు కన్యాదారి ప్రసాద్ జిల్లా బిఎమ్ఎస్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు శక్తి కేంద్ర ఇన్చార్జీలు కేసు పాక శీను వెలిశెట్టి రామారావు, కిసాన్ మోర్చా పాలం రవీందరరెడ్డి,మండల ప్రధానకార్యదర్శి కారం సాయి కిరణ్, కోడెబోయిన రవి పటేల్ అలాగే పార్టీ జిల్లా మండల నాయకులు తదితరులు హాజరయ్యారు

# సినీ నటుడు ప్రకాష్ రాజ్ పై కేసు నమోదు చేయాలి

## పోలీసులకు భూక్యా ప్రసాద్ వినతి



**మణుగూరు, ఆగస్టు 23 (మనం న్యూస్)**: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం , పోలీస్ స్టేషన్ నందు, మణుగూరు కు చెందిన నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా ప్రసాద్ సినిమా నటుడు ప్రకాష్ రాజ్ పై కేసు నమోదు చేయాలి అని పిర్యాదు చేశారు .వివరాలలోకి వెళితే, భారత దేశ ప్రతీ పౌరుడు గర్వించదగిన విషయం, చంద్రయాన్ –3 ప్రాజెక్ట్ ద్వారా చంద్రుని యొక్క దక్షిణ ధృవం పై వెళ్ళి అక్కడి భౌగోళిక అంశాలపై పరిశోధనలు జరిపే నిమిత్తం చేసిన ప్రయత్నంలో సఫలీకృతం అయ్యే సందర్భంలో, సైంటిస్టుల శ్రమను, మన దేశ ఔన్నత్యాన్ని చులకన చేస్తూ, చంద్రయాన్ –3 పంపిన మొదటి ఫోటో అంటూ, చాయ్ వాలా అంటూ వెటకారంగా తన ట్విట్టర్ అకౌంట్ లో పోస్ట్ చేసిన ఫోటో చూసిన తరువాత ,మా మనోభావాలు తీవ్ర వేదనకు గురి అవుతూ ఉన్నాయి. మా మనోభావాలను, సైంటిస్టుల శ్రమను హేళన చేస్తూ , నమ్మకాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించారు. దేశం పట్ల ఇదే విధంగా పలు మార్లు తన దుష్ట భావజాలాన్ని వ్యక్తం చేయటం జరిగింది.పై అనుచిత వ్యాఖ్యలను, ట్వీట్ లను ఆధారంగా చేసుకుని ప్రకాష్ రాజ్ సినిమా హీరో పై కేసు నమోదు చేసి, విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని తార ప్రసాద్ డిమాండ్ చేశారు.